


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 6 మార్చి 2026 | 12 పేజీలు


# ఆడపిల్లలకు రక్షణ కవచం 'హెచ్పీవీ' టీకా




- జిల్లా వైద్య-ఆరోగ్య శాఖ ఏర్పాట్లు పూర్తి
- 14--15 ఏళ్ల బాలికలకు ఉచిత వ్యాక్సిన్ సర్వైకల్
- క్యాన్సర్ నివారణకు కేంద్ర చర్యలు
- జిల్లాలో 19,500 మంది బాలికల గుర్తింపు పూర్తి
- 90% వరకు క్యాన్సర్ నివారణ సాధ్యం అంటున్న వైద్యులు
- పీహెచ్సీలు, సీహెచ్సీలు, అర్బన్ హెల్త్ సెంటర్లలో టీకా కార్యక్రమం
- స్వల్ప సైడ్ ఎఫెక్ట్స్ మాత్రమే - వైద్యుల స్పష్టం
- మహిళల ఆరోగ్య రక్షణకు కీలక అడుగు



**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో**

మహిళల్లో పెరుగుతున్న గర్భాశయ ముఖద్వార (సర్వైకల్) క్యాన్సర్‌ను నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. 14 నుంచి 15 ఏళ్ల లోపు బాలికలకు ఉచితంగా హ్యూమన్ పాపిల్లోమా వైరస్ (హెచ్పీవీ) టీకా వేయాలని నిర్ణయించింది. ఈ మేరకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లాలో పీహెచ్సీలు, సీహెచ్సీలు, అర్బన్ హెల్త్ సెంటర్ల పరిధిలో సర్వే నిర్వహించి సుమారు 19,500 మంది బాలికలను గుర్తించారు. గర్భాశయ, రొమ్ము క్యాన్సర్ల బారిన పడుతున్న మహిళల సంఖ్య ఏటేటా పెరుగుతోంది. ముఖ్యంగా సర్వైకల్ క్యాన్సర్ గుర్తించేలోపే తీవ్రమై ప్రాణాపాయ స్థితికి దారి తీస్తోంది. ఈ నేపథ్యంలో బాల్య దశలోనే టీకా ఇవ్వడం ద్వారా క్యాన్సర్‌ను 90 శాతం వరకు నివారించవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. 2లో

## ఘనంగా లక్ష్మీనరసింహ స్వామి దక్షిణ దిగ్యాత్ర

- పోలీస్ స్టేషన్లో పూజలందుకున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి
- వివిధ వేషాధారణలలో పోలీసులు

**సూర్య ధర్మపురి:** (వివరాలు లోపలి పేజీల్లో)

## సింగరేణిలో సమ్మె మేఘాలు..!

- సింగరేణి యాజమాన్యానికి ఏఐటియుసి అల్టిమేటం
- మెడికల్ బోర్డు వెంటనే నిర్వహించాలి
- కాంట్రాక్టు కార్మికుల జీతాల రికవరీ రద్దు చేయాలి

**సూర్య-గోదావరిఖని** (వివరాలు లోపలి పేజీల్లో)

## సైబర్ నేరగాళ్ల 'మ్యూల్ అకౌంట్ల'పై పోలీసుల ఉక్కుపాదం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి** (వివరాలు లోపలి పేజీల్లో)

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం
# విజయవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా - అధికారులతో సమీక్ష నిర్వహణ



**సూర్య కరీంనగర్**

ఈనెల 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల పాటు జిల్లాలో చేపట్టనున్న "ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా వివిధ శాఖల అధికా రులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన "ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక" కార్యక్రమ నిర్వహణకు జిల్లాలో నిర్వహించాల్సిన కార్యక్రమా లపై గురువారం కలెక్టరేట్ లో వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐదు దశల్లో 99 రోజులపాటు "ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక" కార్యక్రమ నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సంసిద్ధం కావాలన్నారు. శాఖల వారీగా ప్రభుత్వం చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థా పనలు, ప్రారంభోత్సవాలకు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. ఏప్రిల్ 2న గ్రామస్థాయిలో గ్రామసభలు నిర్వహించాలని తెలిపారు. ఏప్రిల్ 16న మండల స్థాయి, మే 2ననియోజక వర్గ స్థాయి, మే 22న (మిగతా 2లో)

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు
# త్వరగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

**సూర్య మెట్ పల్లి రూరల్**

వెల్లుల్ల గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న ఇంది రమ్మ ఇళ్లను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ గురువారం పరిశీలించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని ఆయన సమీక్షించి, లబ్ధిదారు లతో మాట్లాడి నిర్మాణానికి ఉపయోగిస్తున్న ఇటు కలు, ఇసుక, సిమెంట్ వంటి సామగ్రి ధరలు మరియు వాటి (మిగతా 2లో)



# ఆడపిల్లలకు రక్షణ కవచం 'హెచ్పీవీ' టీకా

**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో**

టైప్ 6, 11, 16, 18 రకాల వైరస్‌ల నుంచి ఈ వ్యాక్సిన్ రక్షణ కల్పిస్తుంది. అదేవిధంగా ఆనస్, గొంతు, పురుషాంగ క్యాన్సర్ల నివారణలో కూడా ఉపయుక్తంగా ఉంటుంది.గత నెల 28న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అజ్మీర్‌లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా, రాష్ట్ర స్థాయిలో హైదరాబాద్ కింగ్ కోఠిలో ప్రారంభించారు. జిల్లాలో ఈ వారంలోనే వ్యాక్సినేషన్ ప్రారంభం కావచ్చని అధికారులు తెలిపారు.

**- లక్షణాలు, వ్యాప్తి:**

హెచ్పీవీ వైరస్ చర్మం ద్వారా, ముఖ్యంగా లైంగిక సంబంధాల ద్వారా వ్యాపిస్తుంది. కొన్నిసార్లు ఎలాంటి లక్షణాలు లేకుండానే క్యాన్సర్‌కు దారి తీస్తుంది. కొందరిలో దురద, అసాధారణ రక్తస్రావం, దుర్వాసన వంటి లక్షణాలు కనిపించవచ్చు.

**- ప్రతికూలతలు:**

టీకా తీసుకున్న ప్రదేశంలో స్వల్ప నొప్పి, వాపు, ఎర్రబడడం వంటి సాధారణ ప్రభావాలు కనిపించవచ్చు. టీకా అనంతరం 15 నిమిషాలు



విశ్రాంతి ఇవ్వాలని సీడీసీ సూచిస్తోంది.మహిళల ఆరోగ్య రక్షణ దిశగా ఈ హెచ్పీవీ టీకా కార్యక్రమం కీలక అడుగుగా వైద్య వర్గాలు పేర్కొంటున్నాయి.

# హనుమాన్ విగ్రహం కోసం ఆర్టీసీ స్థలంలో గద్దె నిర్మాణం..

**- కూల్చివేసిన ఆర్టీసీ అధికారులు. - ధర్నా నిర్వహించిన హిందూ సంఘాలు..**

**- ఎంపీ అరవింద్ రాకతో సద్దుమణిగిన వివాదం..**

**సూర్య మెట్‌పల్లి:-**

పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఇన్ గెట్ స్థలంలో గణపతి హనుమాన్ మందిరం పేరుతో కొందరు హనుమాన్ విగ్రహం ఏర్పాటు కోసం నూతనంగా గద్దె నిర్మించగా ఆ గద్దెను ఆర్టీసీ అధికారులు అనుమతి లేదని గురువారం సాయంత్రం కూల్చివేశారు. దీంతో ఆగ్రహించిన కమిటీ సభ్యులు హిందూ సంఘాలు ఆర్టీసీ డిపో మేనేజర్, అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రోడ్డుపై బైఠాయించారు. గత ఇరవై సంవత్సరాలుగా రావి చెట్టు కింద ఉన్న హనుమాన్ విగ్రహానికి పూజలు చేస్తున్నామని. ఇన్ గెట్ వద్ద ఉండడంతో ట్రాఫిక్ కు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడకుండా రోడ్ నుండి లోపల ఏర్పాటు చేసేందుకు గద్దె నిర్మాణం చేపట్టామని. డిపో మేనేజర్ కావాలని గద్దె ను కూల్చివేస్తున్నారని ఆరోపించారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని ఆందోళన



చేపడుతున్న వారిని సముదాయించే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ ఆందోళన విరమించలేరు. జగిత్యాల పర్యటనలో ఉన్న నిజామాబాద్ ఎంపీ అరవింద్ మెట్‌పల్లి సంఘటన స్థలానికి చేరుకుని సముదాయించడంతో ఆందోళన విరమించారు.

**- డిపో మేనేజర్ నీ బస్సులు బాగు చేసుకో.. హిందువుల జోలికి వస్తే సహించేది లేదు. ఎంపీ ధర్మపురి అరవింద్..**

తెలంగాణ ఆర్టీసీ లో ఉన్న బస్సులు సరిగా లేవని వాటిని సరి చేసుకోవాలని హిందువుల జోలికి వస్తే సహించేది లేదని ఎంపీ అరవింద్ మెట్‌పల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ ను హెచ్చరించారు. ఆర్టీసీ ఆవరణలో హనుమాన్ విగ్రహం కోసం గద్య నిర్మించగా దానిని ఆర్టీసీ అధికారులు కూల్చివేస్తే హిందూ సంఘాలు ఆందోళన చేపట్టగా జగిత్యాల నుండి నిజామాబాద్ వెళుతున్న ఎంపీ అరవింద్ సంఘటన స్థలానికి చేరుకుని స్థలాన్ని పరిశీలించి డిపో మేనేజర్ తో మాట్లాడారు. హనుమాన్ విగ్రహం కోసం గద్దెనిర్మిస్తే ఎవరు ఫిర్యాదు చేశారో తెలుపాలని. ఏ నిబంధనల ప్రకారం ఏ హక్కుతో గద్దె కూల్చి వేస్తున్నారో చెప్పాలని మేనేజర్ ను నిలదీశారు. ఆర్టీసీ అధికారులకు ఫోన్లు చేస్తే మంచి ఆర్టీసీని కాపాడాలని మంచి రింగ్ టోన్ వస్తుందని రింగ్ టోన్ లో చెప్పిన విధంగా ఆర్టీసీ బస్సులను బాగు చేయాలని అనవసరమైన విషయాలలో తలదూర్చవద్దని మీపై అధికారులతో మాట్లాడతానని. హనుమాన్ విగ్రహం కోసం గద్దెనిర్మాణ ఏర్పాటును ఆపితే సహించేది లేదని అన్నారు. దీంతో డిపో మేనేజర్ అక్కనుండి వెళ్లిపోవడంతో ఆందోళన సద్దుమణిగింది.

# నోటీసులు జారీ చేసినా ఆగని అక్రమ నిర్మాణాలు..

**- అధికారులు అక్రమ కట్టడాలకు నోటీసులు**

**- ఇటీవల నోటీసులు జారీ చేసిన భవనంలో కొనసాగుతున్న పనులు..**

**సూర్య మెట్‌పల్లి:-**

అధికారులు అక్రమ కట్టడాలకు నోటీసులు జారీ చేసినా నిర్మాణ పనులు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. అక్రమ నిర్మాణాలకు అడ్డేది..?' అనే శీర్షికన గత నెల ఫిబ్రవరి 18 వ తేదీన సూర్య దినపత్రిక లో ప్రచురితమైన కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. మున్సిపాలిటీ పరిధిలో నాలుగు భవనాలకు నోటీసులు జారీ చేశారు. కానీ స్థానిక నేతలు, టౌన్ ప్లానింగ్ అధికారి అండతో యథేచ్ఛగా నిర్మాణ పనులు చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారి వారానికి మూడు రోజులు రావడంతో అక్రమార్కులు ఆడిందే ఆట పాడిందే పాటగా సాగుతుందని సమాచారం. అక్రమ నిర్మాణాల విషయమై టౌన్ ప్లానింగ్ అధికారి రాజేంద్ర ప్రసాద్ ను వివరణ కోరగా.నోటీస్ లు జారీ చేశామని పనులు ఆపడం మా పని కాదని, పాత భవనంపై కొత్త భవనం నిర్మాణానికి పర్మిషన్ ఇవ్వవచ్చని అన్ని రూల్ ప్రకారమే చేస్తున్నామని తెలిపారు.





# ఘనంగా లక్ష్మీనరసింహ స్వామి దక్షిణ దిగ్యాత్ర

**- పోలీస్ స్టేషన్లో పూజలందుకున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి**

**- ఘనంగా స్వాగతం పలికిన పోలీసు అధికారులు**

**- వివిధ వేషాధారణలలో పోలీస్ లు**

**సూర్య ధర్మపురి:**

కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా కొనియాడుతున్న శ్రీ ధర్మపురి యోగ, ఉగ్ర నరసింహస్వామి వార్ల దక్షిణ దిగ్యాత్ర గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా ప్రతీ ఏడాది స్వామి వారు పోలీస్ స్టేషన్ కు రావటం అనవాయితీ. ఈ క్రమంలో డిఎస్పి రఘుచందర్ ల ఆధ్వర్యంలో సీఐ రామ్ నరసింహ రెడ్డి, ఎస్సై మహేష్ ల పర్యవేక్షణలో పోలీస్ స్టేషన్లో స్వామివారికి ప్రత్యేకమైన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు దేవాలయమునకు వెళ్లి స్వామి వారిని మంగళ వాయిద్యములు, మేళతాళాల మధ్య యోగ, ఉగ్ర నృసింహస్వామి గార్లను సాదరంగా పోలీస్ స్టేషన్కు ఆహ్వానించారు. ఈ క్రమంలో పోలీసులు వేసిన నరసింహస్వామి, వెంకటేశ్వర స్వామి వేషధారణలు పలువురినీ ఆలరించాయి. వేలాది మంది భక్తులు వెంటరాగా పోలీస్ అధికారుల సతీమణు లు మంగళ హారతులతో స్వామివార్లను పోలీస్ స్టేషన్ లోకి స్వాగతం పలి కారు. స్టేషన్ ఆవరణలో వివిధ రకాల పూలతో ప్రత్యేకంగా అలంకరి ంచిన వేదిక పైన స్వామి వార్లను ఆశీనులను చేశారు. వేద పండితులు బొజ్జ రమేష్ శర్మ, అర్చకులు నంబి శ్రీనివాసాచార్య, లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు, గొల్లపల్లి, బుగ్గారం, వెలుగటూర్ ల ఎస్సైలు, ధర్మపురి పోలీసులు, భక్తులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం విజయవంతం చేయాలి

(మొదటి పేజి తరువాయి)

జిల్లాస్థాయిలో కార్యక్రమాలు ఉంటా యని అన్నారు. ఈ సభల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు చేకూరుస్తున్న లబ్ధి, వివిధ పథకాల గురించి వివరించాలని తెలిపారు. శాఖల వారీగా 10 వారాలపాటు అమలు చేసే ప్రత్యేక కార్యాచరణను పరిశీలించి పలు సూచనలు చేశారు.శాఖల వారీగా 10 రకాల అంశాలతో 99 రోజులపాటు జరిగే ఈ కార్యక్రమానికి ప్రణాళిక శాఖ నోడల్ గా వ్యవహరిస్తుందని తెలిపారు. గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ ఫైల్ క్లియరెన్స్, ఆరోగ్యం, అరైవ్–అలైవ్, సంక్షేమం, పిల్లల భద్రత– మత్తు పదార్థాల నిర్మూలన, రైతు సంక్షేమం– వ్యవసాయం, విద్య, యువత– క్రీడలు, మహిళలు పర్యావరణం అంశాల్లో నిర్వహించిన కార్యక్రమాలపై యాక్షన్ ప్లాన్ ను పరిశీలించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, ఆర్డీవో మహేశ్వర్, ముఖ్య ప్రణాళిక అధికారి రామ్ దత్తారెడ్డి, జడ్పీ సీఈవో శ్రీనివాస్ ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

(మొదటి పేజి తరువాయి)

నాణ్యత వివరాలు అడిగి తెలుసు కున్నారు.నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వా లని, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పనులు నిర్వహించాలని సూచించారు. నిర్మాణ పనులు ఆలస్యం కాకుండా వేగవంతంగా పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు.ఇళ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేస్తే ప్రభుత్వ నిధులు కూడా అంత త్వరగా విడుదల అవుతాయని, అందువల్ల లబ్ధిదారులు ఆలస్యం కాకుండా పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు పనులను అధి కారులు పర్యవేక్షించాలని ఆదేశించారు.జిల్లా పీడీ ప్రసాద్ ఎంపీడీఓ సురేష్ ఎంపీఓ మహేశ్వర్ రెడ్డి గ్రామ సర్పంచ్ గూడూరు తిరుపతి పంచాయతీ కార్యదర్శి నారాయణ హౌసింగ్ ఏ ఇ శరత్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# పెళ్లికి వెళ్తుండగా బైక్ ప్రమాదం

**- ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు**

**సూర్య ముత్తారం**



ముత్తారం మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. మండలంలోని ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన పరుశగట్టు (28), ముంజం దేవేందర్ (31) ఒక వివాహ వేడుకలో పాల్గొనేందుకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాల్వపల్లికి ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. అడవి శ్రీరాంపూర్ పంచాయతీ పరిధిలోని సందరెల్లి సమీపంలో ఉన్న పామ్ ఆయిల్ తోట మలుపు వద్ద బైక్ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో పరుశగట్టు తలకు బలమైన గాయం కాగా, దేవేందర్ కుడి చేయి విరిగింది. గమనించిన స్థానిక రైతులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. ఈఎంటీ నిమ్మతి శ్రీనివాస్, పైలట్ హబీబ్ అహ్మద్‌లు బాధితులను మంథని ఆసుపత్రికి తరలించి, ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. ఆపద సమయంలో త్వరితగతిన స్పందించిన 108 సిబ్బందికి క్షతగాత్రుల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



# ఎన్నికలలో ఇచ్చిన హామీని నెరవేర్చిన వార్డు సభ్యులు

**సూర్య, జమ్మికుంట రూరల్:**

జమ్మికుంట మండలం బిజిగిరి షరీఫ్ గ్రామపంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసి గెలిచిన ఒకటవ వార్డ్ సభ్యులు ఎర్ర రాజు తాను ఎన్నికల సమయంలో పెట్టినటువంటి మేనిఫెస్టోలో భాగంగా ఒకటవ వార్డులో ముత్యాల శ్రీనివాస్ రంజిత కుమార్తె ముత్యాల అక్షయ వివాహానికి ఒక అన్నగా 5016 రూపాయలు ఆర్థిక సాయం గా అందజేశారు. ఇలాగే తమ వార్డులో జరిగే కార్యక్రమాల్లో ముందు ఉంటానని, వార్డు అభివృద్ధి కోసం ఇలాంటి మరెన్నో కార్యక్రమాలతో చేస్తానని అన్నారు. వార్డు ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించారని, తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారికి ఏ అవసరం వచ్చినా తను ముందుంటానని ఈ సందర్భంగా ఎర్ర రాజు తెలిపారు.

# పీఎం-సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన సద్వినియోగం చేసుకోవాలి

**- కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



పీఎం-సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు.పీఎం-సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన ప్రచార రథాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు టీ ఎస్ రెడ్ కో ఆధ్వర్యంలో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. కార్యక్రమలో భాగంగా పీఎం-సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ద్వారా ప్రతీ విద్యుత్ వినియోగదారుడు తమ ఇళ్ల రూఫ్ టాప్‌పై సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకొని విద్యుత్ బిల్లులు తగ్గించుకోవాలని, కర్బన ఉద్గారాలు జీరో స్థాయికి తేవాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని అన్ని మండలాలు, సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల పరిధిలో అవగాహన కల్పించాలని సూచించారు.మూడు కిలోవాట్ల సోలార్ పలకలు ఏర్పాటు చేసుకొంటే కేంద్ర ప్రభుత్వం రూ.78 వేలు సబ్సిడీ అందిస్తుందని, దాంతో పాటు ప్రతీ నెలా రూ.2 వేల విద్యుత్ బిల్లు అదా చేయవచ్చని తెలిపారు. పెట్టుబడి ఆరు సంవత్సరాల్లో తిరిగి వస్తుందని అన్నారు.సోలార్ విద్యుత్ పర్యావరణ హితమని తెలిపారు. మిగులు విద్యుత్‌ను గ్రిడ్‌ు ఇస్తూ అదనపు ఆదాయాన్ని కూడా పొందవచ్చని సూచించారు. ఈ పథకాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.కార్యక్రమంలో సెస్ ఎండీ బిక్షపతి, డీఈ అంజయ్య, డీఓ మునీందర్ రెడ్డి, ఏడీఓ లక్ష్మీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 7న న్యాయ నిర్మాణ్ భవన్‌కు శంకుస్థాపన

**- అతిథులుగా హైకోర్టు న్యాయమూర్తులు**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నూతన న్యాయస్థాన భవన సముదాయానికి శ్రీకారం జరగనుంది. పెరిగిన జనాభా అవసరాలకు అనుగుణంగా రూపుదిద్దుకోనున్న న్యాయస్థాన భవనానికి ఈ నెల 7 వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్టు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి పి నీరజ వెల్లడించారు. రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా కోర్టు పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ తుకారాం జి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని ఆమె తెలిపారు. వీరితోపాటు జస్టిస్ పి శ్యామ్ కోసి, జస్టిస్ కె లక్ష్మణ్, జస్టిస్ విజయ సేన్ రెడ్డి, జస్టిస్ వేణుగోపాల్, జస్టిస్ పుల్లా కార్తీక్, జస్టిస్ జె శ్రీనివాస్ రావు, జస్టిస్ నందికొండ నర్సింగరావు తదితరులు కూడా న్యాయ నిర్మాణ భవన్ శంకుస్థాపనకు హాజరవుతున్నట్లు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు జూపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు. జిల్లాలో అధికార, అనధికార ప్రముఖులు, న్యాయవాదులు న్యాయస్థానం ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## తెలుగు మాట్లాడారనే కారణంతో విద్యార్థుల సస్పెన్షన్ కలకలం

**- నవజ్యోతి పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులకు గంటపాటు బహిష్కరణ**

**- మాతృభాషపై శిక్షించడంపై తల్లిదండ్రుల ఆగ్రహం**

**- యాజమాన్యంపై కఠిన చర్యల డిమాండ్**

**సూర్య, ముస్తాబాద్**



ముస్తాబాద్ మండలంలోని నవజ్యోతి పాఠశాలలో తొమ్మిదవ తరగతి విద్యార్థులపై విధించిన శిక్ష వివాదాస్పదమైంది.పాఠశాలలో తెలుగు మాట్లాడుతున్నారని, భాషా నియమాన్ని పాటించడం లేదని ఆరోపిస్తూ విద్యార్థులందరినీ గంటపాటు క్లాస్‌రూమ్ బయట నిలబెట్టారు.అనంతరం ఒక రోజు పాటు పాఠశాల నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు యాజమాన్యం ప్రకటించింది.ఈ చర్యపై విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మాతృభాషలో మాట్లాడినందుకు శిక్షించడం అన్యాయమని,ఇది విద్యార్థుల మనోభావాలను దెబ్బతీసే చర్య అని పేర్కొన్నారు.పాఠశాల యాజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ఈ ఘటనపై సూర్య రిపోర్టర్ సంబంధిత మండల విద్యా అధికారిని (MEOని)వివరణ కోరగా ఎంఈఓ పాఠశాలను సందర్శించి,విద్యార్థులు మరియు తల్లిదండ్రులతో మాట్లాడి వాస్తవాలు తెలుసుకుంటామని,తప్పులు నిర్ధారణైతే పాఠశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

## విద్యార్థుల ప్రతిభయే నారాయణ లక్ష్యం

**- జనరల్ మేనేజర్ గోపాల్ రెడ్డి**

**సూర్య సిరిసిల్ల టౌన్**





స్టూడెంట్ లెడ్ కాన్ఫిరెన్స్ కార్యక్రమాన్ని సిరిసిల్ల పట్టణంలోని నారాయణ పాఠశాలలో విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికితీయడమే లక్ష్యంగా పాఠశాల యజమాన్యం ఘనంగా నిర్వహించింది.ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నారాయణ విద్యా సంస్థల జనరల్ మేనేజర్ గోపాల్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల్లో దాగి ఉన్న అంతర్గత నైపుణ్యాలను వెలికి తీసి వారిలోని ప్రతిభను మెరుగుపరచడానికే ఎస్ఎల్‌సి కార్యక్రమం చక్కటి వేదికగా తోడ్పడుతుందని ఈ కార్యక్రమం వల్ల పిల్లల యొక్క కమ్యూనికేషన్ స్కిల్స్ మెరుగుపడుతుందని ఇట్టి కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరము పాఠశాల యజమాన్యం నిర్వహిస్తున్నందున పాఠశాల యజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు.రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలతో ముందుంటామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల డీజీఎం వెంకటరమణారెడ్డి,ఏజీఎం చైతన్య రావు,ఆర్ ఐ చీటీ సత్యం రావు,ప్రిన్సిపల్ శాంతి కిరణ్,అకాడమిక్ డీన్,వైస్ ప్రిన్సిపాల్స్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయ బృందం,విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నైపుణ్యాన్ని వెలికితీసేందుకే శిక్షణ తరగతులు

**- డిఆర్డీవో ఏపిడి నర్సింహులు**

**సూర్య, ఇల్లంతకుంట**



ఉపాధి కూలీలల్లో నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ప్రభుత్వం ఈ శిక్షణ తరగతులు చేపట్టిందని డిఆర్డివో ఏపిడి నర్సింహులు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఉన్నతి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఏస్బిఐ, ఆర్ఏస్ఇటిఐ వారి ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు ఫాస్ట్ ఫుడ్ తయారీతో పాటు వివిధ రకాలపై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అర్హులైన ఉపాధి కూలీలు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉపాధి హామీలోనే ప్రభుత్వం ఉపాధి కల్పిస్తుందన్నారు. ఈ సమావేశంలో ఐకేపి డిపిఎం ప్రవీణ్, ఎంపిడిఓ శశికళ, ఏపివో పి. చంద్రయ్య, ఐకేపి సిబ్బంది,ఉపాధి పథకం కూలీలు పాల్గొన్నారు.

## రాజుపేటలో బోరు మోటర్ ప్రారంభం

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం రాజుపేటలో మంచినీటి సమస్య తీర్చేందుకు ఎంపీటీసీ నిధులతో సింగిల్ ఫేజు బోరు మోటర్ పంప్ సెట్‌ను గురువారం రాజుపేట గ్రామ సర్పంచ్ అంకతి శిరీష, ఉప సర్పంచ్ బండి రాజశేఖర్ లతో కలిసి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ.. గ్రామంలోని నీటి ఎద్దడిని తాగునీటి సమస్యను తీర్చాలని సింగల్ ఫేస్ పంప్ సెట్‌ను మంజూరు చేయాలని రాజుపేట గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు ఎంపీటీసీ నిధులతో ఈ బోరు మోటర్ పంప్ సెట్ ను మంజూరు చేయడం జరిగిందని అన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లాలో సీఐల బదిలీలు

**- సిరిసిల్ల టౌన్ సీఐగా నెమ్మని శ్రీనివాస్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ శాఖలో పలువురు సర్కిల్ ఇన్‌స్పెక్టర్లకు స్థానచలనం కలిగింది. జిల్లాలోని పలు సర్కిళ్ల పరిధిలో సీఐలను బదిలీ చేస్తూ మల్టీ జోన్ ఐజీ గురువారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. పోలీసు యంత్రాంగంలో పరిపాలనా సౌలభ్యం కోసం ఈ బదిలీలు చేపట్టినట్లు తెలుస్తోంది.సిరిసిల్ల పట్టణ నూతన సీఐగా నెమ్మని శ్రీనివాస్‌ను నియమిస్తూ ఐజీ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు ఇక్కడ సీఐగా విధులు నిర్వర్తించిన కృష్ణను హైదరాబాద్‌లోని ఐజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాల్సిందిగా ఉన్నతాధికారులు ఆదేశించారు. జిల్లా డీసీఆర్‌బీలో సీఐగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న కదిర నాగేశ్వరరావును సిరిసిల్ల రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీ చేశారు. ఇప్పటివరకు సిరిసిల్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా ఉన్న మొగిలిని జిల్లా డీసీఆర్‌బీకి బదిలీ చేశారు.కరీంనగర్ పీసీఆర్‌లో పని చేస్తున్న ఓదెల వెంకటేశ్‌కు ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పోస్టింగ్ ఇస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.బదిలీ అయిన అధికారులు వెంటనే తమ నూతన స్థానాల్లో బాధ్యతలు స్వీకరించాలని ఆదేశాలు వెలువడ్డాయి.

## కౌన్సిలర్ మొగిలి నాగరాజుకు సన్మానం

**సూర్య సిరిసిల్ల టౌన్**




సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ మొగిలి నాగరాజును సిరిసిల్ల ఎరుకల సంఘం ఘనంగా సన్మానించారు. సిరిసిల్ల ఎరుకల సంఘం ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 12వ వార్డు కౌన్సిలర్‌గా మొగిలి నాగరాజు గెలుపొందడంతో వారిని సంఘం అధ్యక్షులు సుల్తాన్ చంద్రయ్య, ఉపాధ్యక్షులు మొగిలి బాలయ్య, ప్రధాన కార్యదర్శి మొగిలి కైలాసం,కోశాధికారి మొగిలి ధర్మరాజులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎరుకల సంఘం నాయకులు సుల్తాన్ పోచయ్య, మొగిలి రాజయ్య, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

**- లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఆర్డీవో వెంకటేశ్వర్లు**

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రం లోని షాదీఖానా లో  మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన 46 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆర్డిఓ వెంక టేశ్వర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో వెంకటేశ్వర్లు మాట్లా డుతూ...అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ తహసిల్దార్ మారుతి రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు,ఆయా గ్రామాల సర్పంచులు  మల్లుగారి పద్మ, రాజబోయిన అర్చన, లతిక, ఎల్లయ్య, ప్రశాంత్, అధికా రులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రవేశపరీక్షకు దరఖాస్తులు ఆహ్వానం

**సూర్య, తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండలం మండేపల్లిలోని మోడల్ స్కూల్లో ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపల్ మామిళ్ల విఠల్ తెలిపారు. తంగళ్ళపల్లి మండలం మండేపల్లిలో గురువారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. 2026-27 సంవత్సరానికి గాను 6వ తరగతుల నుంచి 10వ తరగతి వరకు ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు.ఆసక్తి గల విద్యార్థులు ఈ నెల 10వ తేదీలోపు మీసేవ ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# నిరుపేదలకు అండగా తెలంగాణ ప్రభుత్వం

**- అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు**

**- ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీద మధ్యతరగతి ప్రజలకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు.జగిత్యాల అర్బన్ మండలం ధరూర్ గ్రామానికి చెందిన కొత్తపల్లి లింగం ప్రణీత దంపతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకొని గురువారం గృహప్రవేశం సందర్భంగా దంపతుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై కొత్తపల్లి లింగం ప్రణీతకు కానుకగా చీరను అందించి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీద మధ్యతరగతి ప్రజలకు అండగా ఉంటుందని అన్నారు.అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలలో లబ్ది చేకూరాలని ఫేస్ రికాగ్నిజ్ ద్వారా సంక్షేమ పథకాలు అమలుకు ప్రభుత్వం కృషి చేస్తుంది అన్నారు.అనర్హులను తొలగించి అర్హులకు అందించడమే ముఖ్య లక్ష్యం అన్నారు.గత



ప్రభుత్వం గృహ లక్ష్మీ,గత కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకంలో బేస్మెంట్ వరకు పూర్తి అయిన వారికి 4 లక్షలు ఇందిరమ్మ ఇళ్ల పథకానికి అర్హులు అన్నారు. డబల్ బెడ్ రూం ఇండ్ల డంపింగ్ యార్డు సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రజల సహకారం ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ ఛైర్మెన్ కొలుగురి దామోదర్ రావు, సర్పంచ్ శీలం సురేందర్, ఉప సర్పంచ్ బాలే శ్రీనివాస్, ఎంపిఓ వాసవీ, కార్యదర్శి అజయ్, మాజీ సర్పంచ్‌లు ప్రభాకర్ మల్లేశం, సర్పంచ్‌లు గోడిసెల గంగాధర్, సంగెపు మహేష్,మాజీ ఉప సర్పంచ్ మహేష్, వార్డు సభ్యులు, అర్బన్ మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధూమపానం ప్రాణాంతకం

**- అందరికీ సమస్యే - నిబంధనలున్నా చర్యలేవి?**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఆరోగ్య పరంగా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నా కొందరు గుండె జబ్బులు, ఊపిరితిత్తుల వ్యాధులతో బాధలు పడుతున్నారు.జగిత్యాల పట్టణానికి చెందిన ఇద్దరు వ్యక్తులకు ఎలాంటి వ్యసనాలు లేవు. ఆరోగ్యపరంగా అన్ని జాగ్రత్తలు తీసుకునేవారు.కానీ కొంత కాలంగా వారు ఊపిరి తిత్తుల క్యాన్సర్ తో బాధ పడుతున్నారు.అందుకు కారణం సెకండ్ హ్యాండ్ స్మోకింగ్ (ధూమపానం చేయకున్నా పక్కన ఉండి గాలి పీల్చడం) కారణమని వైద్యులు అభిప్రాయపడుతున్నారని వారి కుటుంబీకులు చెపుతున్నారు.

**- దూమాపానం అందరికీ సమస్యే**

సిగరెట్ పొగలో 7 వేల కంటే ఎక్కువ రసాయానాలు ఉంటాయి.డీజిల్ కార్ల పొగ కంటే 10రేట్లు ఎక్కువ కాలుష్యంను విడుదల చేస్తోంది.పొగాకులో ఉన్న విషపదార్థాలను గర్భిణీ పీల్చితే కడుపులో ఉన్న బిడ్డకు ఆణువంశీక మార్పులు వస్తాయి. అంటే నెలలు నిండక ముందే పుట్టడం, శారీరక లోపాలతో జన్మించడం, హృదయ నాలం, జీర్ణాషయం,నాడీ వ్యవస్థ లపై ప్రభావం కనిపిస్తుంది.ఇక వృద్ధులు, చిన్నారులు పొగ పీల్చితే వారిలో రోగ నియంత్రణ శక్తి తక్కువగా ఉండడంతో గుండెకు ముప్పుతో పాటు ఊపిరి తిత్తులు పాడవుతాయి. జిమ్‌లలో వ్యాయామం, మైదానాల్లో నడుక చేస్తున్న సందర్భాల్లో, కార్మికులు పని చేసే పారిశ్రమిక ప్రాంతాల్లో, కార్యాలయాల్లో, కంపెనిల్లో, బస్ స్టాండుల్లో, బహిరంగ ప్రదేశాల్లో ఈ పొగను ఎక్కువగా పీల్చుకుంటే అనారోగ్యానికి గురికాక తప్పదని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**- నిబంధనలున్నా బేఖాతర్...**

**- హరి అశోక్ కుమార్ న్యాయవాది, సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు**

పొగ తాగే వారితో పాటు ఆ గాలిని పీల్చిన వారికి ఆ ప్రభావం ఉంటుందని అనేక పరిశోధనల్లో తేలింది.దీన్ని సెకండ్ హ్యాండ్ స్మోకింగ్ అంటారని వైద్య నిపుణుల అభిప్రాయా లను పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వాలు 2008లోనే బహిరంగ ప్రదేశాల్లో ధూమపానాన్ని నిషేదిస్తూ చట్టాన్ని తీసుకొచ్చాయి. కానీ ఈ నిషే ధం ఎక్కడా అమలు కావడం లేదు. జిల్లాలో



బస్ స్టాండుల్లో,వాకింగ్ మైదానాల్లో, సినిమాహాల్ల వద్ద, టీ హోటళ్ళలో, కూరగాయల మార్కెట్లలో, రైల్వే స్టేషన్‌లో, కార్ఖణాల్లో, తదితర బహిరంగ ప్రదేశాల్లో బహిరంగముగానే ధూమపానం చేస్తున్నారు.ఇదేమని ఎవరైనా అంటే వారిపైనే దౌర్జన్యం చేస్తున్నారు.అలాంటి వారిపై ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని ప్రజలను అనారోగ్య ముప్పు నుంచి తప్పించాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ కోరుతోంది.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలు తీరుపై అవగాహన

**సూర్య, రాయికల్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన తరగతి ప్రణాళిక అనే అంశంపై వివిధ గ్రామాల సర్పంచులకు,గ్రామ కార్యదర్శులకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి చిరంజీవి మాట్లాడుతూ నేటి నుండి మార్చి 15 వరకు గ్రామ గ్రామాన ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, ప్రతి ఆఫీసులో పెండింగ్ ఫైల్ క్లియరెన్స్ సైతం చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రతి గ్రామంలో ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని ఆయా గ్రామాల కార్యదర్శులకు, సర్పంచ్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగార్జున, ఎంపీఓ సుష్మ, ఏపీవో దివ్య, పంచాయతీరాజ్ ఏఈ ప్రసాద్, వివిధ గ్రామాల కార్యదర్శులు, సర్పంచులు పాల్గొన్నారు.



## ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఎంట్రన్స్‌లో శివతేజకు రాష్ట్ర స్థాయి ర్యాంక్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ఇటీవల వెలువడిన ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఎంట్రన్స్ ఫలితాల్లో జగిత్యాల పట్టణానికి చెందిన అనుమల్ల మహేష్ రజినీ దంపతుల రెండవ కుమారుడు శివ తేజకు రాష్ట్ర స్థాయిలో 6వ ర్యాంక్ సాధించినట్లు జ్ఞాన అకాడమీ నిర్వాహకులు తెలిపారు. మొత్తం 300 మార్కులకు గాను 277 మార్కులు సాధించడం పట్ల నిర్వాహకులు అభినందనలు తెలిపారు.కాగా మహేష్ మొదటి కుమారుడు శశివదన్ సైతం గతంలో ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఎంట్రన్స్ ఫలితాల్లో మంచి ర్యాంక్ సాధించి, ప్రస్తుతం రుక్మాపూర్ సైనిక్ స్కూల్‌లో విద్యను అభ్యసిస్తున్నాడు. సివిల్స్ లక్ష్యంగా ఉన్నత చదువులు చదవడానికి సిద్ధం కానున్నట్లు శివ తేజ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శివతేజ ను పాఠశాల యాజమాన్యంతో పాటు సన్నిహితులు కరబూజ శ్రీకాంత్, పురాణం సురేష్‌లు, రాహుల్ తదితరులు అభినందించారు.

## గర్భిణీలు బాలింతలు అంగన్వాడీ సేవలను వినియోగించుకోవాలి

**- సర్పంచ్ రహీం**

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని అంగన్వాడీ కేంద్రంలో ఈసిసిఈఏఎల్ఎంఎస్ కమిటీ ఆధ్వర్యంలో మీటింగ్ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసీసీఇ, గురించి విద్యార్థుల కు అవగాహన చేశారు. విద్యార్థులచే కృత్యాలను నిర్వహించే విధానం ఉచిత విద్యా విధివిధానాల గురించి అంగన్వాడీ ఉపాధ్యాయులు క్రుప్తంగా వివరించారు. సర్పంచ్ రహీం మాట్లాడుతూ... గర్భిణీలు బాలింతలు అంగన్వాడి కేంద్రంలో అందించే పోషకాహారాలను వినియోగించుకోవాలని తెలిపారు. అంగన్వాడి ఉపాధ్యాయులు స్వప్న, వరలక్ష్మి, గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

## రామకృష్ణలో ఎంప్లాయ్మెంట్ రిజిస్ట్రేషన్ మేళా

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని రామకృష్ణ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో గురువారం జిల్లా ఉపాధి శిక్షణ శాఖ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉపాధి కల్పన నమోదు కార్యక్రమంతోపాటు, కెరీర్ గైడెన్స్ కార్యక్రమం నిర్వహించి నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పనాధికారి సత్తెమ్మ పాల్గొని విద్యార్థులకు ఎంప్లాయిమెంట్ కార్డు ద్వారా లభించే ప్రయోజనాలను, వివిధ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల ఉద్యోగ అవకాశాలను, వాటి సాధనకు ప్రణాళిక బద్ధమైన శిక్షణ ఏ విధంగా కొనసాగించాలి అనే అంశంపై ప్రసంగించి పలు సూచనలు చేశారు. ఎంప్లాయిమెంట్ కార్డు నమోదు చేసుకున్న విద్యార్థులకు రిజిస్ట్రేషన్ ధృవపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కొక్కుల రాజేందర్, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలి ఇంటిపై దాడి

**- ఇటీవల పార్టీ నుండి సస్పెండ్ అయిన కార్యకర్తల దుశ్చర్య**

**- జగిత్యాలలో పరిస్థితి ఉద్రిక్తం**

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల మాజీ మున్సిపల్ ఛైర్ పర్సన్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి ఇంటిపై గురువారం దాడి జరిగింది. బీజేపీ నుండి సస్పెండ్ అయిన నాయకులు ఈ దుశ్చర్యకు పాల్పడ్డారు. వారి ఇంటి ముందు హంగామా చేస్తూ ఇంటి ముందు ఏర్పాటు చేసిన కుర్చీలు, టెంట్ ధ్వంసం చేశారు. జగిత్యాలకు ఎంపీ అరవింద్ పర్యటన సందర్భంగా ఉద్రిక్తత చేసుకుంది. బీజేపీ జిల్లా కార్యాలయం ఉండగా ఇక్కడ ఎందుకు ఎంపీ ప్రోగ్రామ్ ఏర్పాటు చేస్తున్నారని ఆవేశంతో ఊగిపోతు హంగామా సృష్టించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరి హంగామా సృష్టించిన వారిని అదుపులోకి తీసుకున్నారు. వారిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మహిళను అని చూడకుండా తన ఇంటిపై దాడి చేయటాన్ని ఖండిస్తున్నట్లు బోగ శ్రావణి ఆవేదన వ్యక్తం చేశారు.

## అంబారిపేటలో ప్రత్యేక వైద్యులచే వైద్య శిభిరం

**సూర్య ఎండపల్లి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక,వంద రోజుల కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా కలెక్టర్,వైద్య శాఖ అధికారి ఆదేశాల మేరకు మండలంలోని అంబారిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో శుక్రవారం రోజున ప్రత్యేక వైద్యులచే వైద్య శిబిరం నిర్వహించబడుతుందని దానిలో భాగంగా జనరల్ మెడిసిన్, ప్రత్యేక గైనకాలజీ వైద్య నిపుణులు, పిల్లల వైద్య నిపుణులు,దంత వైద్య నిపుణులు ఎముకలు అలాగే కీళ్లు వైద్య నిపుణులు, కంటికి సంబంధించిన వైద్య నిపుణులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉంటారనీ, ప్రత్యేక వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అంబారీ పేట వైద్యాధికారి డాక్టర్ లవకుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

శుక్రవారం 6 మార్చి 2026




## యువ ప్రజాప్రతినిధుల సారధ్యంలో "ఎలిగేడు పంచాయతీ"..!

**- మెరుగైన పాలనకు అడుగులు - గ్రామంలో మార్పుకు శ్రీకారం**

**సూర్య - ఎలిగేడు**

ఎన్నో నెలల నిరీక్షణ తర్వాత ఎలిగేడు గ్రామ పంచాయతీలో బాధ్యతలు చేపట్టిన యువ ప్రజాప్రతినిధుల పాలకవర్గం ప్రజలతో మమేకమై గ్రామాభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతోంది. గ్రామ యువ సర్పంచ్ కప్పల ప్రవీణ్ నాయకత్వంలోని గ్రామ పంచా యతీలోని 12 మంది ప్రజాప్రతినిధుల బృందం యువత, విద్యావంతులు, తొలిసారి పదవులు చేపట్టడంతో సమస్యల పరిష్కారానికి ఉత్సాహంతో అడుగులు వేస్తున్నారు. సుమారు 22 నెలల పాటు పాలకవర్గం లేకపోవడంతో ఇన్చార్జి అధికారుల పర్యవేక్షణలో పరిపాలన కొనసాగి నప్పటికీ అభివృద్ధి కుంటుపడి, ప్రజల సమస్యలు పూర్తిగా పరిష్కారం కాలేకపోయాయి. అస్తవ్యస్తంగా పారిశుధ్యం, అంతర్గత రహదారులు, తాగునీటి వంటి సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

**మార్పు దిశగా అడుగులు**

ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన కొత్త పాలకవర్గం రెండు నెలల వ్యవధిలోనే గ్రామంలోని ప్రతి వార్డులో పర్యటించి వార్డుల వారీగా సమస్యలను గుర్తించి, వాటిని ప్రాధాన్యత క్రమంలో అమలు చేసే విధంగా ప్రణాళిక రూపొందించుకుంటూ గ్రామంలో మార్పుకు శ్రీకారం చుట్టింది. చెత్త నిర్వహణ వ్యవస్థను మెరుగుపరచడం, కాలువల శుభ్రత చేపట్టడం, తాగునీరు సరఫరా,పాడైన వీధి దీపాలను, బోరు బావులను మరమ్మతు చేయించడం వంటిపనులను చేశారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన పనుల పురోగతిని పర్యవేక్షిస్తూ పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తున్నారు. గ్రామాన్ని ప్రగతిపథంలో నిలబెట్టి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న ఈ యువ పాలకవర్గం కృషి గ్రామ ప్రజల్లో ఆశలను రేకెత్తిస్తోంది. సమస్యల పరిష్కారంతో పాటు దీర్ఘకాలిక అభివృద్ధి ప్రణాళికలపై కూడా దృష్టి సారిస్తున్నారు. గ్రామ ప్రజల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని, అందరూ కలిసి పనిచేస్తే ఎలిగేడు ఒక మోడల్ గ్రామంగా నిలుస్తుందన్న ఆశయంతో ముందుకు సాగుతున్న ఈ యువ ప్రజాప్రతినిధులకు ప్రతి ఒక్కరూ ప్రోత్సాహం అందించాలని కోరుతున్నారు.

**యువత భాగస్వామ్యంతో...**

గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న సర్పంచ్ ప్రవీణ్ ఆదర్శంగా నిలుస్తున్నారు. పూడుక పోయిన మురుగు కాలువలను పునరుద్ధరిస్తూ పలు

**ఆదర్శ గ్రామంగా చేయాలన్నదే ధ్యేయం**

గ్రామ ప్రజల సహకారం, యువత, పాలకవర్గం భాగ స్వామ్యంతో పాటు ఎమ్మెల్యే విజయ రమణా రావు ఆశీస్సులతో ఎలిగేడును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పని చేస్తామని సర్పంచి ప్రవీణ్ తెలిపారు. ప్రతి ఒక్కరు తోడ్పాటును అందించాలని కోరారు.

**-సర్పంచ్ కప్పల ప్రవీణ్**



వార్డులలో నెలకొన్న సమస్యలను పరిష్కరించారు. బీసీ కాలనీలో కొన్నేళ్లుగా రక్షిత మంచి నీటి బావి చుట్టూ నిల్వ ఉన్న మురుగు నీటి సమస్యను కూడా తొలగించారు. రహదారుల మూలమలు పుల వద్ద ప్రమాదకరంగా ఉన్న చెట్లు, ముళ్ళ పొదలను తొలగించి భద్రతా చర్యలు చేపట్టారు. గ్రామ ప్రజలు, యువకులు స్వచ్ఛందంగా పాలో నేలా ప్రతి ఆదివారం "స్వచ్ఛత దినం"గా "నిర్వహిస్తున్నారు.

**వార్డు సభ్యులోనూ చైతన్యం..**

గ్రామప్రజలతో మమేకమై సమస్యల పరిష్కారంలో సర్పంచ్ ప్రవీణ్ స్వయంగా చొరవ తీసుకొని పనులు చేస్తుండడంతో పలువురు వార్డు సభ్యులు చైతన్యవంతులై ముందుకు సాగుతున్నారు. బోరు బావుల మరమ్మతులు, వీధి దీపాలు ఏర్పాటు వంటి పనులను చేపట్టారు. వార్డు సభ్యు లు కూడా తమ తమ వార్డుల్లో సమస్యలపై దృష్టి సారిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళు తున్నారు.







## సింగరేణిలో సమ్మె మేఘాలు..!

**-సింగరేణి యాజమాన్యానికి ఏఐటియుసి అల్టిమేటం -మెడికల్ బోర్డు వెంటనే నిర్వహించాలి**

**-కాంట్రాక్టు కార్మికుల జీతాల రికవరీ రద్దు చేయాలి**

**సూర్య-గోదావరిఖని**

సింగరేణి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే సంస్థ వ్యాప్తంగా సమ్మెకు పిలుపునిస్తామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నేతలు హెచ్చరించారు. గురువారం గోదావరిఖనిలో జరిగిన ఏఐటీయూసీ కేంద్ర కమిటీ సమావేశంలో యూనియన్ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ ఈ విషయాన్ని వెల్లడించారు. నవంబర్ 2024, మార్చి 2025లో జరిగిన స్ట్రక్చర్డ్ కమిటీ సమావేశాల్లో యాజమాన్యం అంగీకరించిన పలు డిమాండ్లను ఇప్పటి వరకు అమలు చేయక పోవడం కార్మికులను మోసం చేయడమేనని వారు ఆరోపించారు. ముఖ్యంగా స్వంత ఇంటి పథకం అమలు చేయడంలో ఆలస్యం చేస్తూ, పెర్క్స్‌పై ఆదాయపు పన్ను చెల్లింపుల విషయంలో స్పష్టమైన సర్క్యులర్లు జారీ చేయకుండా యాజమాన్యం నిర్లక్ష్యంగా వివరించడానికి వారు తప్పుపట్టారు. అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికుల కోసం నిర్వహించాల్సిన మెడికల్ బోర్డును ఏసీబీ విచారణ పేరుతో నిలిపివేయడం వల్ల అనేక మంది కార్మికులు ఇబ్బందులు




పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలా మంది కార్మికులు మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకుని సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ పిలుపు రాకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు. మారుపేర్ల విజిలెన్స్ కేసుల్లో ఉన్న కార్మికుల డిపెండెంట్లకు ఉద్యోగాలు ఇవ్వకుండా సమస్యను రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉందని చెప్పి యాజమాన్యం ్ప్పించుకుంటోందని విమర్శించారు. అలాగే జనరల్ సమ్మెలో పాల్గొన్న కాంట్రాక్టు కార్మికుల జీతాల నుంచి రికవరీ చేయాలన్న యాజమాన్యం నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని కూడా కోరారు. ఇక కేంద్ర ప్రభుత్వం సింగరేణికి కొత్త గనులు కేటాయించకుండా సంస్థను బలహీన పరచే ప్రయత్నం చేస్తోందని ఆరోపిస్తూ, తెలంగాణలో ఉన్న కొత్త గనులను వేలం ప్రక్రియకు తీయకుండా సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేశారు. మైనింగ్, క్లరికల్, ట్రేడ్స్‌మెన్‌ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి యాజమాన్యం స్పందించకపోతే సింగరేణి వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టి అవసరమైతే సమ్మెకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటీయూసీ అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, ఉప ప్రధాన కార్యదర్శులు కే. సారయ్య, వై.వి.రావు, ముస్కె సమ్మయ్య, మడ్డి ఎల్లాగౌడ్, కే. వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు అక్బర్ అలీ, కవ్వంపల్లి స్వామి, కందుకూరి రాజారత్నం, నాయకులు బాజీ సైదా, మల్లికార్జున్, రాంగోపాల్, రమేశ్, తిరుపతి, మల్లేష్, జీగురు రవీందర్, ఎం.ఆర్.సి రెడ్డి, రంగు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో నీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు

**సూర్య సుల్తానాబాద్**



వేసవిలో నీటిసమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధ్యక్షులు బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్ప లత అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పట్టణాల లో తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నేటి నుండి ఈ నెల 12 వరకు పట్టణములో వార్డుల వారిగా పరిసరాల పరిశుభ్రత,పెండింగ్ ఫైల్స్ పూర్తి చేయడం, సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా నీటి ఏద్దడి సమస్యలు పరిష్కరించుట, అమృత్ పైపు లైన్లు త్వరితగతిన పూర్తి చేయుట, చెరువులలో ఉన్నటువంటి ప్లాస్టిక్ వ్యర్థలను తొలగించుట ,పబ్లిక్ టాయిలెట్లను శుభ్రపరుచుట, ఇంటి పన్నుల వసూలు, కాలం చెల్లిన వాహనాలను మరియు ఇతర వస్తువులను తొలగి ంచుటకు సంబంధించి మున్సిపాలిటీ చేపడుతున్న కార్యక్రమములపై నేడు కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి చర్చించారు. ఈ కార్యక్రమములో కౌన్సిల్ సభ్యులు, మునిసిపల్ కమిషనర్ రమేష్ , అసిస్టెంట్ ఇంజనీర్ రాజ్ కుమార్ ,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్ఎఫ్‌సీఎల్‌కు కొత్త సీఈఓగా సంజీవ్ గులాటి

**-35 ఏళ్ల అనుభవంతో బాధ్యతల స్వీకరణ**

**-సంస్థ అభివృద్ధికి కొత్త దిశ**



**సూర్య-గోదావరిఖని**

ఇక్కడి రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సీఎల్) సంస్థకు కొత్త చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా సంజీవ్ గులాటి బాధ్యతలు స్వీకరించారు. ఈ నెల 3వ తేదీ నుంచి ఆయన అధికారికంగా సీఈఓగా బాధ్యతలు చేపట్టినట్లు సంస్థ ప్రకటించింది.గత 35 సంవత్సరాలుగా నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ (ఎన్ఎఫ్ఎల్)లో వివిధ కీలక పదవుల్లో పని చేసిన గులాటి, మెకానికల్ ఇంజినీరింగ్‌లో ప్రావీణ్యం కలిగిన నిపుణుడు. ఎరువుల పరిశ్రమలో ప్లాంట్ మెయింటెనెన్స్, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ రంగాల్లో ఆయనకు విశేష అనుభవం ఉంది. గులాటి నాయకత్వంలో ఆర్ఎఫ్‌సీఎల్ సంస్థ కార్యకలాపాల్లో మరింత మెరుగుదలతో పాటు సాంకేతిక అభివృద్ధి, ఆవిష్కరణలకు ప్రాధాన్యం పెరుగుతుందని సంస్థ అధికారులు విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఉచిత ఎక్స్-రే మిషన్ సదుపాయాన్ని వినియోగించుకోవాలి

**-సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు**



**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీలో శుక్రవారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత ఎక్స్-రే మిషన్ సదుపాయాన్ని గ్రామస్థులు వినియోగించుకోవాలని సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు అన్నారు. వారానికి మించిన దగ్గు, జ్వరం, ఆకలి మందగించి ఉండటం , బరువు తక్కువ అయిన వారు, ఛాతీ లో నొప్పి, దమ్ము ఉన్న వారు, సిగరెట్, మందు తాగే వారు, షుగర్ ఉన్నవారు, 5 సంవత్సరాలు పైబడిన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఎక్స్-రే తీయించుకోవాలన్న వారు ఆధార్ కార్డు, సెల్ నెంబర్ తీసుకుని శుక్రవారం ఉదయం 09.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో రావాలని కోరారు.

## రాజస్థాన్ ఇంధన శాఖ మంత్రి తో భేటీ అయిన సింగరేణి సిఅండ్ఎండి

**సూర్య, సెంటినరీ కాలనీ**



హైదరాబాద్ పర్యటన సందర్భంగా రాజస్థాన్ ప్రభుత్వ ఇంధన శాఖ మంత్రి హీరాలాల్ నగర్ ను సింగరేణి సిఅండ్ఎండి డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి కలిశారు. బోకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. సింగరేణి మరియు ఆర్ వియుఎన్ఎల్ సంయుక్తంగా చేపడుతున్న సౌర, ఉష్ణ విద్యుత్ ప్రాజెక్టుల పురోగతిపై వారు చర్చించారు. స్వచ్ఛమైన, నమ్మదగిన ఇంధన ఉత్పత్తిని బలోపేతం చేయడానికి వారి నిబద్ధతను పునరుద్ఘాటించారు.

# రోడ్డు ఆక్రమణపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన మాజీ కార్పొరేటర్

## - ఆక్రమణలను తక్షణమే తొలగించాలని డిమాండ్

**సూర్య, కరీంనగర్**

కరీంనగర్ నగరంలో ప్రజా రహదారులపై జరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్న ఆక్రమణల విషయమై జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేసినట్లు మాజీ కార్పొరేటర్, న్యాయవాది ఎ.వి.రమణ తెలిపారు.ప్రజలకు ప్రణాళికాబద్ధమైన నగరాభివృద్ధిని అందించాల్సిన బాధ్యత గల ప్రజాప్రతినిధులపై రోడ్డు ఆక్రమణలకు సంబంధించిన తీవ్రమైన ఆరోపణలు రావడం ఆందోళనకరమని ఆయన పేర్కొన్నారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్ స్వయంగా చొరవ తీసుకొని సమగ్ర విచారణ చేపట్టాలని ఆయన తన వినతిపత్రంలో కోరారు. 12వ డివిజన్‌కు చెందిన కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ కుటుంబ సభ్యులపై రాంచంద్రాపూర్ కాలనీలో 20 ఫీట్ల రోడ్డుకు సంబంధించిన ఆక్రమణ ఆరోపణలు ఉన్నాయని, ఈ విషయమై ఇప్పటికే నగరపాలక సంస్థ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి స్పష్టమైన చర్యలు తీసుకోలేదని తెలిపారు. అదేవిధంగా, మాజీ మేయర్, ప్రస్తుత డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు పూర్వ కార్యాలయం భగత్ నగర్‌లో 30 ఫీట్ల రోడ్డుపై నిర్మాణమైందనే అంశంపై కూడా విచారణ అవసరమని తన ఫిర్యాదులో ప్రస్తావించినట్లు తెలిపారు. ఆ భవనానికి ఇంటి నెంబర్ 9-1-211/A/2 కేటాయించబడిందని, గతంలో అది కార్పొరేటర్ కార్యాలయంగా వినియోగించబడిన విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లినట్లు వెల్లడించారు. ప్రజా రహదారులు ప్రజలందరికీ







సాధారణ హక్కు అని, ఎవరైనా ఆక్రమించినట్లయితే చట్టపరంగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ అంశాన్ని, డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, మునిసిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి కూడా తీసుకువెళ్లినట్లు తెలిపారు. నిజానిజాలు వెలుగులోకి రావడానికి పారదర్శక విచారణ జరిపి, ప్రజా ప్రయోజనాలను కాపాడాలని ఎ.వి. రమణ కోరారు.

# పశువైద్యులకు శిక్షణ... రైతులకు ఉచిత వైద్య సేవలు

**సూర్య, తిమ్మాపూర్**



తెలంగాణ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని పోలంపల్లి, మహాత్మానగర్ గ్రామాల్లో గురువారం ఉచిత పశుగర్భకోశ వ్యాధి నివారణ శిబిరాలు నిర్వహించారు. నూతన పశువైద్యాధికారులకు కరీంనగర్‌లో జరుగుతున్న 45 రోజుల శిక్షణలో భాగంగా ఈ క్షేత్రస్థాయి శిబిరాలను ఏర్పాటు చేశారు.జిల్లా పశువైద్యాధికారి డా.ఎన్. లింగారెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ...పశువుల పునరుత్పత్తి సమస్యలపై వైద్యులకు సాంకేతిక నైపుణ్యం పెంచడమే ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ శిబిరాల్లో మొత్తం 81 పాడి పశువులకు పరీక్షలు నిర్వహించి, రైతులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు.సీనియర్ అధికారుల పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో పశువైద్యులు క్షేత్రస్థాయిలో విలువైన అనుభవాన్ని గడించారు. 45 రోజుల శిక్షణలో భాగంగా గురువారం నిర్వహించిన క్షేత్రస్థాయి శిబిరంలో 81 పాడి పశువులకు ఉచితంగా గర్భకోశ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. ఈ శిక్షణ పశువైద్యుల నైపుణ్యాన్ని పెంచుతూనే, రైతులకు తక్షణ వైద్య సేవలు అందిస్తోంది. ఇందులో భాగంగా తిమ్మాపూర్ మండలం పోలంపల్లి, మహాత్మానగర్‌లలో పశు గర్భకోశ వ్యాధుల నివారణ శిబిరాలు నిర్వహించారు. ఇందులో 81 పాడి పశువులకు పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ శిబిరంలో శిక్షణా కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ మరియు జిల్లా అధికారి అయిన డా.ఎన్. లింగారెడ్డి, కరీంనగర్ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ముఖ్య అధికారి డా.శ్రీదేవి, పోలంపల్లి సర్పంచ్ గుంటే లావణ్య మల్లేష్, ఉప సర్పంచ్ మెరుగు మోహన్ అలాగే మహాత్మానగర్ సర్పంచ్ పొన్నాల సంపత్, ఉప సర్పంచ్ కేతిరెడ్డి ఎల్లారెడ్డి, బోధనా నిపుణులు డా.రాజిరెడ్డి, డా. అంబి రాజేష్, డా.హన్మన్, శిక్షణా కేంద్రం అధ్యాపకులు డా.సాయి చైతన్య, డా.దివ్య, స్థానిక తిమ్మాపూర్ మండల పశు వైద్యాధికారులు డా. సురేందర్ రెడ్డి, డా.భారతి, డా.మౌనిక, సహాయ సిబ్బంది, ఆకుల శ్రీధర్, గోపాల మిత్రులు పాల్గొన్నారు.

# గంగారంలో వైభవంగా శ్రీ సీతారామచంద్రస్వామి వారి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు

**సూర్య, వీణవంక**

వీణవంక మండలంలోని గంగారం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవాలయ ప్రతిష్ఠా మహోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. మార్చి 5 నుండి మార్చి 8 వరకు నాలుగు రోజుల పాటు ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలు కన్నుల పండువగా జరగనున్నాయి. మార్చి 5 గురువారం సాయంత్రం 4 గంటలకు ప్రతిష్ఠామూర్తుల శోభాయాత్రతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. అనంతరం విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, అంకురార్పణ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. మార్చి 6 శుక్రవారం ఉదయం గోపూజ, యాగశాల ప్రవేశం, అగ్నిప్రతిష్ఠ, మూర్తి యంత్ర జప హోమాలు నిర్వహించనున్నారు. సాయంత్రం జల, క్షీరాధివాసం వంటి విశేష పూజలు ఉంటాయి. మార్చి 7 శనివారం ఉదయం వాస్తుపూజ, వాస్తుబలి, పంచామృత అభిషేకాలు జరుగుతాయి. సాయంత్రం భక్తులందరిచే సామూహిక కుంకుమార్చన, సంక్షిప్త రామాయణ పారాయణ నిర్వహిస్తారు. మార్చి 8 ఆదివారం ఉదయం 9.37 గంటలకు స్వాతి నక్షత్రయుక్త మేషలగ్న పుష్కరాంశమున శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ శిఖర, ధ్వజస్తంభ యంత్ర ప్రాణప్రతిష్ఠ మహోత్సవం అత్యంత వైభవంగా జరగనుంది. అనంతరం మహా కుంభాభిషేకం, దివ్య దర్శనం, అన్నప్రసాద వితరణ ఉంటుంది. వేద పండితులు శేషం వెంకట రమణాచార్యులు, చెరుకుపల్లి నిఖిల్ ఆచార్యుల ఆధ్వర్యంలో ఈ వైదిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఆలయ కమిటీ చైర్మన్ పింగిలి కోమల్ రెడ్డి, అర్చకులు అలోని సతీష్ శర్మ, గ్రామ ప్రజలు భక్తులందరికీ సాదర ఆహ్వానం పలుకుతున్నారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు. ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజూ భక్తులకు అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేయబడింది.

## విద్యుత్ సమస్యలు తీర్చేందుకు నూతన ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు

**సూర్య,రాయికల్3**



రాయికల్ పట్టణంలోని 9వ వార్డులో విద్యుత్ సమస్య తీర్చేందుకు నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను మున్సిపల్ చైర్మన్ ఖడ్గం రవీందర్ వైస్ చైర్మన్ తురగా సౌజన్య శ్రీధర్ రెడ్డి నూతన పాలకవర్గ సభ్యుల తో కలిసి ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించడంలో పాలకవర్గం కలిసికట్టుగా పనిచేస్తామని,వివిధ శాఖల అధికారులు సైతం నూతన పాలకవర్గానికి సహకరిస్తూ ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏయ్ నవీన్ కౌన్సిలర్లు పుర్రె శ్రీధర్,భూక్య రాకేష్ నాయక్,బత్తిని మహేశ్వరి,కూనారపు మానస,వేముల మౌనిక, నాయకులు శ్రీధర్ రెడ్డి,మచ్చ శేఖర్,నాగరాజు, రాము, భూమేష్,విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 99 రోజుల ప్రగతి ప్రణాళిక సిద్ధం చేయాలి

**సూర్య - పెద్దపల్లి రూరల్**



ప్రగతి ప్రణాళిక సిద్ధం చేయాలని ఎంపిడిఓ శ్రీనివాస్ సంబంధిత శాఖల బాధ్యులను ఆదేశించారు. 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా పెద్దపల్లి మండలం పెద్దకల్వల గ్రామ పంచాయితీ కార్యాలయంలో గురువారం ఎంపిడిఓ శ్రీనివాస్ ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఉపాధి హామీ పనుల నిర్వహణ, ఎన్ఎంఎంఎస్, హాజరు తనిఖీ చేశారు. ఉపాధి సిబ్బంది, కూలీలతో మాట్లాడారు. ప్రగతి ప్రణాళిక తయారీ విధానంపై అవగాహన కల్పించారు. సమావేశంలో ఇంచార్జీ ఎంపిఓ రవి కుమార్, ఎపిఓ రమేష్ బాబు, పంచాయితీ కార్యదర్శి శ్రావణ్ కుమార్, ఉపాధి సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న ఎంపి ఈటల రాజేందర్

**సూర్య, వీణవంక**



హుజురాబాద్ మాజీ మంత్రి, ప్రస్తుత మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ గురువారం వీణవంక మండలంలోని ఎలబాక గ్రామంలో పర్యటించారు. ఏఐటిసి జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి రవి యాదవ్ కుమార్తె వివాహ వేడుకకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఈటల రాజేందర్ నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. వివాహానికి విచ్చేసిన కుటుంబ సభ్యులతో ముచ్చటించి వారికి తన సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఈటల రాజేందర్ వెంట మాడ గౌతమ్ రెడ్డి (హుజురాబాద్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్), చొప్పరి వేణు (బిజెపి నాయకులు),ఎర్రబెల్లి సంపత్ రావు, పెద్ది మల్లారెడ్డి, రాజారామ్ గౌడ్, కళ్లేపు సదాశివ రెడ్డి, గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ వివాహ వేడుకలో పాల్గొని సందడి చేశారు.

## మానకొండూర్ సీఐగా శ్రీలత బాధ్యతలు స్వీకరణ

**సూర్య - మానకొండూర్**



మానకొండూర్ నూతన సీఐగా ఎస్. శ్రీలత బాధ్యతలను స్వీకరించారు. రామగుండం కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ సీఐగా పనిచేసిన శ్రీలత బదిలీపై ఇక్కడికి వచ్చారు. సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాధ్యతలు స్వీకరించిన ఆమెకు పోలీసులు పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె మాట్లాడారు శాంతి భద్రతల పరిరక్షణలో సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ప్రజలకు ఏదైనా సమస్యలు ఉంటే నేరుగా సంప్రదించి సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు.శాంతి భద్రతలు,నేర నియంత్రణ, సాంఘీక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు.మాదక ద్రవ్యాల రవాణా, స్మగ్లర్లను గుర్తించుట, అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తుల పట్ల, పాత నేరస్తుల పట్ల నిఘా, వివరాలు సేకరించినట్లు తెలిపారు. మాదక ద్రవ్యాలు రవాణా కట్టడికి చేపట్టవలసిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ప్రతి గ్రామంలో గంజాయి నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు చేపడతామన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే మత్తు పదార్థాల రవాణాను అడ్డుకోగలమని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు వారి పిల్లల ప్రవర్తనను గమనిస్తూ ఉండాలని సూచించారు.గంజాయి, ఇతర మత్తు పదార్థాలు సమూలంగా లేకుండా చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. యువతను, ప్రజలను రక్షించవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. గంజాయి సేవించిన వ్యక్తి మత్తులో ఎన్నో చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు చేసే అవకాశం ఉన్నందున ముందుగానే దాన్ని నిర్మూలించాలన్నారు. గంజాయి త్రాగే యువకులపై గట్టి నిఘా పెట్టాలని, వారి సమాచారం పోలీస్ స్టేషన్ నెంబర్ 8712670769కు సమాచారం అందించాలనారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు.

## విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

**సూర్య,రాయికల్**



మండలంలోని భూపతిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం 10వ తరగతి చదువుతున్న విద్యార్థినులు,విద్యార్థులకు 9వ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశాన్ని తరగతి ఉపాధ్యాయులు వేణు గోపాల్, వంశీధర్ రావుల పర్యవేక్షణలో ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు బొల్లె చిన్నయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ గుర్రం భావన మహేందర్ మాట్లాడుతూ విద్యార్థులు 10వ తరగతి లో మంచి మార్కులు పొందేలా కష్టపడి చదవాలని ఆకాంక్షించారు. మాట్లాడుతూ 10వ తరగతి వార్షిక పరీక్షలో ఉత్తమ ఫలితాలు సాధించి, మున్ముందు రానున్న కాలేజీ చదువులు ట్రిపుల్ ఐటీ, ఎడ్యుకేషనల్ ట్రస్టుల్లో మరియు కార్పొరేట్ కాలేజీల్లో సీట్స్ సాధించి పాఠశాలకు,గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.చివరగా 10వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులు అందరికీ వారికి బోధించిన అంశాలను గుర్తు చేసుకునే విధంగా ఉండే మెమెంటోలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జక్కుల చంద్ర శేఖర్,పాక్స్ మాజీ చైర్మన్ ముత్యంరెడ్డి, ఎస్ఎంసి మాజీ చైర్మన్ జక్కుల రాజేంద్ర ప్రసాద్, మహేందర్ గౌడ్, ఉపాధ్యాయులు శంకరయ్య,సత్యనారాయణ,సహబజ్ హుస్సేన్, సంజయ్ కుమార్,వేణుగోపాల్,సురేష్ పుష్పలత,భవానీ, శైలజ,సరోజన,వంశీధర్ రావు, కమారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ వార్షికోత్సవాల్లో పాల్గొన్న ఎంపి ఈటల

**సూర్య, వీణవంక:(5,6,7)**
వీణవంక మండలంలోని మామిడాలపల్లి, చల్లూరు గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ గ్రామాల్లోని శివాలయాల ద్వితీయ వార్షికోత్సవ వేడుకల్లో బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, ఎంపి ఈటల రాజేందర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**- మామిడాలపల్లిలో ప్రత్యేక పూజలు...**
మామిడాలపల్లి గ్రామంలోని శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవాలయ ద్వితీయ





వార్షికోత్సవానికి హాజరైన ఈటల రాజేందర్, స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు హుజురాబాద్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి, బిజెపి నాయకులు చొప్పరి వేణు, ఎర్రబెల్లి సంపత్ రావు, పెద్ది మల్లారెడ్డి, రాజారామ్ గౌడ్, కళ్లేపు సదాశివ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**- చల్లూరులో మహా లింగేశ్వరుని దర్శనం...**
అనంతరం చల్లూరు గ్రామంలో వెలసిన శ్రీ గణపతి, శ్రీ పార్వతీ సమేత శ్రీ మహాలింగేశ్వర స్వామి దేవాలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలకు ఎంపి హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక హారతి, అభిషేకాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాడ గౌతమ్ రెడ్డి, ఎర్రబెల్లి సంపత్ రావు, పెద్ది మల్లారెడ్డితో పాటు ఎనగంటి శ్రీనివాస్ యాదవ్, చొప్పరి వేణు, రమేష్ గౌడ్, రాజారామ్ గౌడ్, నవీన్, హరీష్ తదితర నాయకులు పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో జరిగిన ఈ వేడుకల్లో పరిసర ప్రాంతాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.



## ఎన్నికలలో ఇచ్చిన హామీని నెరవేర్చిన వార్డు సభ్యులు

**సూర్య, జమ్మికుంట రూరల్**
జమ్మికుంట మండలం బిజిగిరి షరీఫ్ గ్రామపంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసి గెలిచిన ఒకటవ వార్డ్ సభ్యులు ఎర్ర రాజు తాను ఎన్నికల సమయంలో పెట్టినటువంటి మేనిఫెస్టో లో భాగంగా ఒకటవ వార్డులో ముత్యాల శ్రీనివాస్ రంజిత కుమార్తె ముత్యాల అక్షయ వివాహానికి ఒక అన్నగా 5016 రూపాయలు ఆర్థిక సాయంగా అందజేశారు.

## పాస్‌పోర్ట్ పోయినది

నేను అనగా ఎ. శ్రీనిధి,తండ్రి పేరు: ఎ. సూర్య కాంత్ రెడ్డి. చిరునామా: 3-7-853/1, వావిలాల పల్లి, కరీంనగర్ అను నేను నా పాస్‌పోర్ట్ నం. Z9727585 కరీంనగర్ బస్‌స్టాండ్ నుండి వావిలాలపల్లికి ఆటోలో ప్రయాణించే సమయం లో పోయినది.ఎవరైనా దొరకబెట్టి నట్లయితే లేదా సమాచారం తెలిసినచో దయచేసి ఈ నంబర్‌కు సంప్రదించగలరు: **7013938695**

## గమనిక

క్లాసీఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసింది గా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమైనను సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## నేడు ఎస్.ఎస్.సి ఇంటర్నల్ మార్కుల లిస్టులు సమర్పించాలి

**సూర్య, హుజురాబాద్**
త్వరలో జరగనున్న 10వ తరగతి పరీక్షలు రాయబోవు విద్యార్థిని, విద్యార్థుల ఇంటర్నల్ మార్కుల లిస్టులను ఈ నెల 6వ తేది శుక్రవారం హుజురాబాద్ ఎంఆర్సీ కార్యాలయంలో ప్రధానోపాధ్యాయులు సమర్పించాలని హుజురాబాద్ ఎంఈఓ విడపు శ్రీనివాస్ అన్నారు. హుజురాబాద్ మండలం లోని ప్రభుత్వ, ప్రైవేట్ హైస్కూళ్లలో ఎస్.ఎస్.సి పరీక్షలు రాయబోయే పిల్లల ఇంటర్నల్ మార్కులను తనిఖీ చేసే టీములు ఇటీవల పాఠశాలలను తనిఖీ చేశారని అన్నారు.వారు తనిఖీ చేసిన లిస్టులను ఆన్ లైన్‌లో కన్ఫామ్ చేసి రెండు సెట్లను కవరింగ్ లెటర్ కలిపి ఎమ్మార్సీలో ఇవ్వాలని ఆయన అన్నారు.

# ప్రభుత్వ క్రీడా పాఠశాలల్లో 4వ తరగతి ప్రవేశాలకు నోటిఫికేషన్

## - మూడు అంచెల్లో ఎంపిక ప్రక్రియ - ఈ నెల 12 లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తుకు అవకాశం

**సూర్య, తిమ్మాపూర్**
తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ పరిధిలోని హకీంపేట్, కరీంనగర్, ఆదిలాబాద్ ప్రభుత్వ క్రీడా పాఠశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికి గాను నాలుగో తరగతి ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైనట్లు తిమ్మాపూర్ మండల విద్యాధికారి వి.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 120 సీట్లు (ఒక్కో పాఠశాలలో 40) అందుబాటులో ఉండగా, బాలురు మరియు బాలికలకు సమానంగా కేటాయించినట్లు పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న పోటీల షెడ్యూల్ విడుదలైంది. ఈ నెల 13, 15 తేదీల్లో మండల స్థాయిలో పోటీలు ప్రారంభమవుతాయి. 01-09-2017 నుండి 31-08-2018 మధ్య జన్మించిన విద్యార్థులు (8 నుండి 9 ఏళ్లు) ఈ ప్రవేశాలకు అర్హులు. అభ్యర్థులు 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, షటిల్ రన్, మెడిసిన్ బాల్ త్రో, వర్టికల్ జంప్ వంటి మొత్తం 27 మార్కుల శారీరక సామర్థ్య పరీక్షలతో పాటు వైద్య పరీక్షలకు హాజరు కావాల్సి ఉంటుంది.ఇందులో ప్రతిభ చూపిన వారికి మార్చి 28 నుంచి ఏప్రిల్ 1 వరకు జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహిస్తారు. చివరగా, జిల్లా విజేతలకు ఏప్రిల్ 27 నుంచి మే 1 వరకు రాష్ట్ర స్థాయి తుది ఎంపికలు జరగనున్నాయి.ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 12వ తేదీలో tgss.telangana.gov.in వెబ్‌సైట్ లేదా క్యూఆర్ కోడ్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి.ప్రస్తుత ఎంపిక ప్రక్రియ అత్యంత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరుగుతుందని మండల విద్యాశాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థుల ఎంపికలో ఎటువంటి అవకతవకలకు తావులేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు.ఈ ఎంపికలకు సంబంధించి ఇతర పూర్తి వివరాల కోసం కన్వీనర్ పీడీ బస్సీలాల్‌ను ఫోన్‌లో 96526 37673 సంప్రదించాలని ఆయన సూచించారు.

## మెడికల్, పశుసంవర్ధక, ట్రెజరీ శాఖల్లో జోరుగా టీఎన్జీవో సభ్యత్వ నమోదు

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ జిల్లాలో తెలంగాణ ఎన్జీవో సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగంగా కొనసాగుతోంది. మెడికల్ అండ్ హెల్త్ శాఖలో గోవిందపతి శ్రీనివాస్, జీవన్ రెడ్డి, పాండు, ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో; పశుసంవర్ధక శాఖలో గిరిధర్ రావు, కమలాకర్, అభిషేక్ రెడ్డి ఆధ్వర్యంలో; జిల్లా ట్రెజరీ శాఖలో డిప్యూటీ డైరెక్టర్ నాగరాజు, కొండయ్య, శశి, మహేందర్, రాధా లక్ష్మి పాల్గొనగా కార్యక్రమాలు నిర్వహించారు.ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సభ్యత్వం అంటే డబ్బులు కాదు, సంఘానికి పునాది రాళ్ల సమీకరణమని అన్నారు. ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జేడీ నల్ల లింగారెడ్డి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, సంగ్యం లక్ష్మణరావు, ముప్పిడి కిరణ్ కుమార్, సర్దార్ అరవింద్ సింగ్, గూడ ప్రభాకర్ రెడ్డి, రాజేశ్వరరావు, రాజేష్, హైమావతి, హరిప్రియ, జగన్ గౌడ్, విజయలక్ష్మి, తోటరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీని నిలబెట్టుకున్న సర్పంచ్

**సూర్య, వీణవంక**



ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ తన దాతృత్వాన్ని చాటుకున్నారు.వీణవంక మండలం ఎలబాక గ్రామ సర్పంచ్ సరోజన రాజారాం గౌడ్. గ్రామానికి చెందిన పిల్లి రవి యాదవ్ కుమార్తె వివాహానికి హాజరైన సర్పంచ్, తన వంతు సహాయంగా రూ. 5,000 నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు. గత సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా, గ్రామంలోని పేద కుటుంబాల్లో జరిగే ప్రతి పెళ్లికి ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందిస్తానని రాజారాం గౌడ్ హామీ ఇచ్చారు. ఆ మాట ప్రకారం ప్రస్తుతం ఈ సాయాన్ని అందజేశారు. సొంత నిధులతో పేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న సర్పంచ్ చొరవను ఎలబాక గ్రామస్తులు హర్షిస్తూ, ఆయనకు అభినందనలు తెలుపుతున్నారు.

## రాజ్యసభ కాంగ్రెస్ అభ్యర్థులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి శుభాకాంక్షలు

**సూర్య, తిమ్మాపూర్**



తెలంగాణ నుంచి రాజ్యసభ అభ్యర్థులుగా ఎంపికైన ఏఐసీసీ అగ్రనేత, సిటింగ్ ఎంపీ అభిషేక్ మను సింఘ్వీ, ముఖ్య మంత్రి రాజకీయ సలహాదారు వేం నరేందర్ రెడ్డిలను మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.గురువారం హైదరాబాద్‌లో వీరిద్దరూ తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ సత్యనారాయణ, అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ వారు భారీ మెజార్టీతో విజయం సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులకు అంతర్జాతీయ ఇంగ్లీష్ ఒలంపియాడ్‌లో పతకాలు

**సూర్య, కరీంనగర్**



కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులు సిల్వర్ జోన్ ఫౌండేషన్ నిర్వహించిన అంతర్జాతీయ ఇంగ్లీష్ ఒలంపియాడ్‌లో విశేష ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభకు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి హాజరై విద్యార్థులను అభినందించారు. ఇంగ్లీష్ భాషలో పట్టు సాధించడం ద్వారా కమ్యూనికేషన్ నైపుణ్యాలు పెంపొందుతాయని ఆయన పేర్కొన్నారు. 4వ తరగతి: ఏ.శ్రియాన్ రెడ్డి-రజత పతకం, వి.వేదవిహార్-బంగారు పతకం, జి.విశాల్-కాంస్య పతకం,6వ తరగతి: కే.సుకృత-బంగారు పతకం,7వ తరగతి:ఏం.లిఖిత్-రజత పతకం,బి.తన్మయి-బంగారు పతకం, పి.సుశ్రిత్-కాంస్య పతకం,8వ తరగతి: ఏం.విగ్నేష్ చంద్ర-బంగారు పతకం,ఎల్.అక్షయ-రజత పతకం,9వ తరగతి: ఏ.యాష్‌చంద్ర-కాంస్య పతకం, సిహెచ్. శ్రీహిత-రజత పతకం, టి.అమిత్ విక్రమ్-బంగారు పతకం సాధించారు. పతక విజేతలకు పుష్పగుచ్ఛాలు అందజేసి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన కలెక్టర్‌ను కలిసిన మేయర్, డిప్యూటీ మేయర్

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ చిత్ర మిశ్రాని గురువారం నూతనంగా ఎన్నికైన కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు కలిసినారు.ఈ సందర్భంగా చిత్ర మిశ్రాకి పూల మొక్కలను అందజేయడం జరిగింది.

## వస్తువుల వితరణ

**సూర్య, కరీంనగర్**



మేము సైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యం లో కరీంనగర్లో చిరు వ్యాపారాలు చేసుకునే కూలీ పని చేసుకునే గుడిసె ప్రాంతాల్లో నివసించే వారికి సింధూరి కృష్ణ అమెరికా వాస్తవ్యులు వారి యొక్క పెళ్లి రోజు సందర్భంగా నిరుపేదల వారి యొక్క అవసరాల నిమిత్తం వృద్ధులకు చీరలు పంపిణీ, మహిళలకు చాపలు పంపిణీ పిల్లలకు అన్న ప్రసాద వితరణ స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షురాలు చకిలం స్వప్న శ్రీనివాస్, రమాదేవి రమేష్ పాల్గొనడం జరిగింది.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి కలెక్టర్‌కు ఆహ్వానం

**సూర్య, చొప్పదండి**



కరీంనగర్ జిల్లాకు నూతనంగా వచ్చిన కలెక్టర్ చిత్ర మిశ్రాను స్వరూప గురువారం రోజున మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కతో శుభాకాంక్షలు తెలిపి, అంతర్జాతీయ మహిళా దినోత్సవముకు ఆహ్వానించారు.

# డాక్టర్ చదివినోడు వైద్యం చెయ్యాలి మాకూ రాజకీయాలు నేర్పొద్దు

**- కేంద్రీయ విద్యాలయం కు 10 ఎకరాలు ఇవ్వడానికి ఏంది ఇబ్బంది. - ఎమ్మెల్యే కు ఇంట్రెస్ట్ లేదు.**

**- ఆయన పొలాలు క్రషర్ లు ఉన్నాయి అక్కడ పెట్టాలని కోరిక**

**- నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ ఘాటు వ్యాఖ్యలు**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



డాక్టర్ చదివినోడు వైద్యం చెయ్యాలి మాకూ రాజకీయాలు నేర్పొద్దు అని ఎమ్మెల్యేను ఉద్దేశించి నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. జగిత్యాల నియోజకవర్గ కార్యాలయం "కమల నిలయంలో గురువారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. బోగ శ్రావణితో కలిసి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ అరవింద్ మాట్లాడుతూ నవోదయ స్కూల్ అకాడమీక్ స్టార్ట్ అయిందో సాకర్ గేమ్స్ కి వెళ్లడం జరిగింది. ల్యాండ్ ఇన్స్ట్రక్షన్ చేయడం జరిగింది.మంచి షేప్ లో ఉంది.కాంగ్రెస్ సీఎం తోని బిజెపి ఎంపీ మాట్లాడిండు అన్నారు.కేంద్రీయ విద్యాలయం కు 10 ఎకరాలు ఇవ్వడానికి ఏంది ఇబ్బంది.ఎమ్మెల్యే కు ఇంట్రెస్ట్ లేదు. ఆయన పొలాలు క్రషర్ లు ఉన్నాయి అక్కడ పెట్టాలని కోరిక. కోరుట్ల, నిజామాబాద్ అయింది. జగిత్యాల కు అవుతలేదు. మర్మం ఎంతో అర్థం కావడం లేదన్నారు. అక్టోబర్ 1 2025 రోజు నవోదయ విద్యాలయాలు సాంక్షన్ అయ్యాయి. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఒప్పుకుంటా లేదు అంటున్నవ్.. నీకోసం నేను అతన్ని తిట్టాలా అన్నారు. ఇక్కడ ఇష్యూ చేద్దామని ఓ బ్యాచ్ ని పంపింద్రు. నా డ్రైవర్ కూడా భయపడడు అన్నారు. నీకూ ఓ పిలగాడు నచ్చితే నీ పార్టీలో జాయిన్ చేస్కో. కోవర్ట్ రాజకీయాలు నడవవన్నారు. ఇలాంటి కోవర్థుల వల్లనే తెలంగాణ లో ప్రభుత్వం వస్తలేదు. శ్రావణి రాజీనామా చెసి బిజెపి లోకి వచ్చింది. మహిళను చూసి నేర్చుకో అని హితవు పలికారు. సస్పెండ్ అయినా వాళ్ళను 6 ఏళ్ల తర్వాత ఆలోచన చేస్తాం. నాకు ఇవాళ చాలా ఉత్సాహంగా ఉంది. జగిత్యాల కు మరింత ఎక్కువగా వస్తా అన్నారు. చల్ గల్ లో 8 ఎకరాలకు పెంచండి. ఉత్తమ కుమార్ ఒప్పుకోవడం లేదంటే కుదరదు అన్నారు. నిజాయితీ గా రాజకీయాలు చెయ్యడం నేర్చుకోవాలని,ఫ్యూచర్ లో బీజేపీ లో చేరే ఆలోచన కూడా ఉంది అతనికి అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు,జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, జగిత్యాల పట్టణ కౌన్సిలర్లు వేముల శ్రీనివాస్,నిమ్మల నాగరాజు,సిరిపురం శ్రీలత-శ్రీనివాస్,డా . అనుపు రావు జగిత్యాల పట్టణ,జిల్లా పదాధికారులు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టపగలే రామడుగులో మహిళ దారుణ హత్య..

**- రెండు రోజుల్లో కొడుకు పెళ్లి.. - హత్యకు గురైన తల్లి..**

**- గొంతు కోసి హత్య చేసిన దుండగులు..**

**సూర్య రామడుగు**

రామడుగు మండల కేంద్రంలో పట్టపగలు కురుమవాడలో మహిళా హత్య కలకలం సృష్టించింది.. గ్రామస్తులు అందించిన వివరాల మేరకు రామడుగు మండల కేంద్రానికి చెందిన ఈరేళ్ల గౌరమ్మ 55 అనే మహిళ పట్టపగలే దారుణ హత్యకు గురైంది. దీంతోగ్రామంలో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొనడంతో ప్రజల్లో భయాందోళన నెలకొంది.. మరో రెండు రోజుల్లో ( ఆదివారం)గౌరమ్మ పెద్ద కుమారుడు మహేష్ కుమార్ వివాహం ఉన్నట్లు గ్రామస్తులు చెబుతున్నారు.ఇంతలోనే ఈ హత్య జరగడంపై ఒకేసారి గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇంతకీ హత్య చేయడంలో ఎవరి పాత్ర అనేది పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.. కాగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని డాగ్స్ స్క్వాడ్ ను తెప్పించి హత్య జరిగిన సంఘటన పై వివరాలు పూర్తిస్థాయిలో సేకరిస్తున్నారు.. గౌరమ్మకు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు మహేష్ జీవనోపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళుతూ వెళ్లి ఇటీవల వచ్చాడు. చిన్న కుమారుడు అనిల్ గ్రామంలో



వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నాడు. ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో మహిళ మహిళ హత్యకు గురైంది. గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించగా వెంటనే డాగ్ స్క్వాడ్ ను తీసుకువచ్చి హత్యజరిగిన ప్రాంతంలో క్షుణ్ణంగా పరిశీలించారు. పూర్తిస్థాయిలో వివరాలు తెలియాల్సి ఉంది.

# ఇందిరమ్మ ఇండ్లు గృహ ప్రవేశానికి సిద్ధం చేయాలి

**- కలెక్టర్ గరిమ అగ్రవాల్ - సిరిసిల్లలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పరిశీలన**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సాధ్యమైనంత త్వరగా నిర్మాణాలు పూర్తి చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని నాలుగో వార్డులో ఎలిగేటి రూపిక, కొండబత్తిని పండరి, కొయ్యాడ మానస ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకుంటుండగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం పరిశీలించారు. ఇందిరమ్మ ఇల్లు ఎప్పుడు మొదలు పెట్టారో ఆరా తీశారు.ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ...ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, త్వరితగతిన ఇళ్లు పూర్తి చేసుకోవాలని పిలుపు నిచ్చారు. గృహ ప్రవేశానికి సిద్ధం చేయాలని సూచించారు. హౌసింగ్. మున్సిపల్ అధికారులు ఇండ్ల నిర్మాణాల ఫోటోలు ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. సమావేశంలో హౌసింగ్ పీడీ సాజిద్, తహసీల్దార్ మహేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

**- ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్**

ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మిక తనిఖీ చేశారు. సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్ పరీక్ష కేంద్రంలో కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు, కనీస వసతుల కల్పనను పరిశీలించి, అధికారులతో మాట్లాడారు.పరిశీలనలో తహసీల్దార్ మహేష్ కుమార్, అధ్యాపకులు, సిబ్బంది ఉన్నారు.



# ఆసుపత్రిలో మందుల కొరత రాకుండా పటిష్ట చర్యలు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య సుల్తానాబాద్**

ఆసుపత్రిలో మందుల కొరత రాకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ సుల్తానాబాద్ లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి ఓపి సేవలను పరిశీలించి డెంటల్ ఓపి కు వస్తున్న కేసులు , అందిస్తున్న చికిత్స గురించి వివరాలు తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలకు రెగ్యులర్ హెల్త్ చెక్ అప్ షెడ్యూల్ ప్రకారం జరిగేలా చూడాలని, అవసరమైన వ్యాక్సినేషన్ 100% పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. రోగులతో ఆసుపత్రిలో అందుతున్న సేవల గురించి కలెక్టర్ ఆరా తీశారు. ఆసుపత్రి కి వచ్చిన పేషంట్ లతో మాట్లాడారు.ఎన్.సి.డి విభాగం పరిశీలించి ఎట్టి పరిస్థితుల్లో మందుల కొరత రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి ఆర్.ఎం.ఓ, సిబ్బంది, పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్ల 'మ్యూల్ అకౌంట్ల'పై పోలీసుల ఉక్కుపాదం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ విభాగం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ క్రాక్‌డౌన్లో భాగంగా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సైబర్ నేరగాళ్లకు సహకరిస్తున్న వారిపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. కమీషన్లకు ఆశపడి తమ బ్యాంకు ఖాతాలను సైబర్ నేరగాళ్లకు అప్పగించిన మ్యూల్ అకౌంట్ దారులను కమిషనరేట్ వ్యాప్తంగా గుర్తించారు. కరీంనగర్ లోని నాలుగు ప్రధాన బ్యాంకుల్లో మొత్తం 34 మ్యూల్ ఖాతాలను పోలీసులు గుర్తించారు. ఇప్పటికే 162 వరకు చీజ్రా పోర్టల్ ద్వారా ఫిర్యాదులు అందినట్లు, ఈ ఖాతాల ద్వారా సైబర్ నేరగాళ్లు దాదాపు 1000కి పైగా అక్రమ లావాదేవీలు జరిపినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఇప్పటివరకు ఈ వ్యవహారంలో 20 కేసులు నమోదు చేయగా, నిందితులపై కొత్త చట్టం సెక్షన్ 112 దీచీ ప్రకారం చర్యలు తీసుకోనున్నారు.?ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ.. కొందరు వ్యక్తులు ఏజెంట్లు ఆశజూపే స్వల్ప కమీషన్లకు లోంగి, తమ వ్యక్తిగత బ్యాంకు ఖాతా వివరాలు, వాటికి లింక్ అయిన ఫోన్ నంబర్లను అపరిచితులకు అందజేస్తున్నారని తెలిపారు. సైబర్ నేరగాళ్లు బాధితుల నుండి దోచుకున్న సొమ్మును ఇతరుల ఖాతాల్లోకి (మ్యూల్ అకౌంట్లు) మళ్లించి, ఆపై తమ అవసరాలకు వాడుకుంటున్నారని వివరించారు.?"తెలియని వ్యక్తులకు మీ బ్యాంకు ఖాతాలను అద్దెకు ఇవ్వడం లేదా వివరాలు చెప్పడం నేరం. అలా చేసిన వారిని సైబర్ నేరగాళ్లకు సహకరించిన నేరస్థులుగానే పరిగణిస్తామని సీపీ తెలిపారు. ?అపరిచితులకు మీ బ్యాంకు ఖాతా, ఏటీఎం కార్డు, లేదా ఓటిపి వివరాలు ఎట్టిపరిస్థితుల్లోనూ ఇవ్వకండి.?నెలవారీ కమీషన్లు ఇస్తామంటూ మీ ఖాతాను వినియోగించుకుంటామని వచ్చే వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండండి.?మీ ఖాతాలో అనుమానాస్పద లావాదేవీలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించండి.?బ్యాంకు అధికారుల సమన్వయంతో మ్యూల్ ఖాతాదారుల పూర్తి వివరాలు సేకరిస్తున్నామని, విచారణ వేగవంతం చేసి మిగిలిన నేరస్థులను కూడా త్వరలోనే పట్టుకుంటామని గురువారం కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫెరెన్స్ హాలునందు జరిపిన సమీక్షా సమావేశంలో సీపీ స్పష్టం చేశారు.



# మంత్రి అడ్లూరిపై నమ్మకంతో మరో కీలక బాధ్యత

**- గోదావరి పుష్కరాల ఏర్పాట్లకు మంత్రుల సబ్ కమిటీ సభ్యునిగా అడ్లూరి**

**- ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన మంత్రి అడ్లూరి**

**సూర్య ధర్మపురి:**



సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై నమ్మకంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో కీలక బాధ్యతను అప్పగించారు. 2027 లో నిర్వహించనున్న గోదావరి పుష్కరాల నిర్వహణపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పుష్కరాల ఏర్పాట్లు, నిర్వహణను పర్యవేక్షించేందుకు ఒక క్యాబినెట్ సబ్ కమిటీ (మంత్రుల ఉప సంఘం)ను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.2027లో రాబోయే గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు తెలంగాణ సర్కార్ సన్నాహాలు మొదలుపెట్టింది. ఇందులో భాగంగా రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధ్యక్షతన 9 మంది సభ్యులతో కూడిన కమిటీని నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు (జీవో ఆర్టి నెంబర్. 319 ద్వారా) ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీలో కీలక శాఖల మంత్రులకు చోటు కల్పించగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ ను సభ్యులుగా నియమించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పుష్కర ఏర్పాట్లపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు అవకాశం దక్కడం ధర్మపురి నియోజకవర్గ ప్రజలు విశేషంగా భావిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గిరిజన సంక్షేమ శాఖ ద్వారా నిర్వహించిన మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాటు పనుల్లో సైతం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కీలక పాత్ర పోషించారు. తక్కువ సమయంలోనే మేడారం జాతర పనులు పూర్తిచేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడడంలో మంత్రి లక్ష్మణ్ కుమార్ సఫలమయ్యారు. ఈ నేపథ్యంలో గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై వేసిన సబ్ కమిటీలో అడ్లూరిపై నమ్మకంతో క్యాబినెట్ సబ్ కమిటీలో మంత్రి లక్ష్మణ్ కుమార్ సభ్యులుగా పని చేసే అవకాశం ప్రభుత్వం కల్పించింది.తనపై నమ్మకంతో గోదావరి పుష్కరాలకు వేసిన సబ్ కమిటీలు సభ్యుడిగా అవకాశం ఇచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులకు ప్రాథమిక చదవు నైపుణ్యాలు తప్పనిసరిగా నేర్పించాలి

**- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్... - ప్రభుత్వ, బీసీ వెల్ఫేర్ పాఠశాలల తనిఖీ.. - ఉపాధ్యాయురాలి పై కలెక్టర్ ఆగ్రహం..**

**సూర్య మెట్‌పల్లి:-**

విద్యార్థులకు ప్రాథమిక చదువు నైపుణ్యాలు తప్పనిసరిగా నేర్పించాలని. ప్రతి విద్యార్థికి చదవడం రావాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి బోజనశాలను, పాఠశాల విద్యార్థుల హాజరు, ప్రాథమిక చదువు ను పరిశీలించి విద్యార్థులతో చదివించారు.

**- ప్రధానోపాధ్యాయురాలి పై ఆగ్రహం...**

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల చదువు విధానాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ 9వ తరగతి విద్యార్థిని పాఠం చదవమని అడగగా ఆ విద్యార్థి చదవకపోవడంతో అక్కడే ఉన్న ప్రధానోపాధ్యాయురాలి పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశాడు.విద్యార్థులకు కనీస ప్రాథమిక చదవు నైపుణ్యాలు కూడా రాకపోవడం ఆందోళనకరమని అన్నారు. 30 రోజులలోగా ప్రతి విద్యార్థికి కనీసం చదవడం రావాలని లేకపోతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



మరోసారిసారి పాఠశాల సదర్శించే లోపు పరిస్థితి మెరుగుపడకపోతే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఉపాధ్యాయులు మరింత బాధ్యతతో పనిచేసి బోధనలో నాణ్యతను పెంచాలని, ప్రతి విద్యార్థి చదువులో ముందుకు రావడానికి ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ఈ పరిశీలనలో ఎస్సీ వెల్ఫేర్ రాజ్ కుమార్, విద్యాశాఖ జిల్లా కోఆర్డినేటర్ సత్యనారాయణ, ఎంఈఓ కనకతార, తదితరులు పాల్గొన్నారు.

**- బీసీ వెల్ఫేర్ పాఠశాల తనిఖీ..**

పట్టణంలోని బీసీ వెల్ఫేర్ పాఠశాలను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యా బోధన, వసతి సౌకర్యాలు, భోజన ఏర్పాట్లను పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ గదులు, వంటగది, భోజనశాలను పరిశీలించిన కలెక్టర్ పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడంతో పాటు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత అధికారులదని పేర్కొన్నారు.విద్యార్థులకు మెరుగైన విద్య అందేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని, హాజరు శాతం పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పాఠశాలలో ఎలాంటి లోపాలు ఉండకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# గోవింద నామస్మరణతో మారుమోగిన బ్రహ్మ పుష్కరిణి

**- వైభవంగా వెంకటేశ్వర స్వామి తెప్పోత్సవం, డోలోత్సవం - గోవింద నామ స్మరణతో మార్మోగిన బ్రహ్మ పుష్కరిణి**

**- వేలాదిగా తరలివచ్చిన భక్తులు**

**సూర్య ధర్మపురి:**

జగిత్యాల జిల్లా ధర్మపురి క్షేత్రంలో జరుగుతున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో గురువారం శ్రీ వెంకటేశ్వర స్వామి తెప్పోత్సవ డోలోత్సవ కార్యక్రమాన్ని దేవస్థానం ఈవో సంకటాల శ్రీనివాస్, దేవస్థానం కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం నాలుగు గంటల నుండి ఆలయంలో స్వామివారికి అభిషేకం, అర్చన తదితర కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. దేవస్థానం నుండి బయలుదేరిన స్వామి వారి సేవ మంగళ హారతులతో మహిళలు వెంట రాగా బ్రహ్మ పుష్కరిణి (కోనేరు) ప్రత్యేకంగా పూలతో అలంకరణ చేసిన హంస వాహనంపై ఆసీనులను బ్రహ్మ పుష్కరిణిలో ఐదు ప్రదక్షిణలు చేయించారు. వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు స్వామివారిపై బుక్క గులాలు చల్లి తమ మొక్కులు చెల్లించుకున్నారు.





అనంతరం భోగమండపంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఊయలలో స్వామివారిని ఆసీనులను చేసి డోలోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులు క్యూ లైన్ ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు.భక్తులు చేస్తున్న గోవింద గోవిందా నామస్మరణలతో బ్రహ్మ పుష్కరిణి పులకించిపోయింది. అనంతరం స్వామివారి సేవను తిరిగి దేవస్థానమునకు తీసుకువెళ్లారు.

## ఉచిత ఎక్స్-రే కు విశేష స్పందన

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆధ్వర్యంలో లొంక కేసారంలో గురువారం నిర్వహించిన ఉచిత ఎక్స్ రే కు విశేష స్పందన లభించిందని గ్రామ సర్పంచ్ వీరగోని రమాదేవి- శ్రీనివాస్ అన్నారు. రామగిరి మండలం లొంక కేసారం గ్రామంలో ఉచిత ఎక్స్ రే కార్యక్రమాన్ని సర్పంచ్ రమాదేవి- శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రారంభించారు. దాదాపు 100 మంది ఎక్స్ రే తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రంగు వనిత- రాజబాబు, పంచాయతీ కార్యదర్శి వెలిసోజి మహేందర్, వార్డ్ మెంబర్ బండి లక్ష్మి, ఏం ఎల్ హెచ్ పి డాక్టర్ ఎం దేవేందర్, ఏ. సీతారామయ్య, పురుషోత్తం, రమేష్, ఆశావర్కర్లు తార, తిరుమల, శారద తదితరులు పాల్గొన్నారు.

## సూర్య గ్లోబల్ స్కూల్లో స్పోర్ట్స్ మీట్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




జగిత్యాల జిల్లా కేంద్రంలోని సూర్య గ్లోబల్ స్కూల్ లో “చాంపియన్స్ చాలెంజ్” పేరిట స్పోర్ట్స్ మీట్ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ క్రీడా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పట్టణ సీఐ కరుణాకర్ మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వానికి మాత్రమే కాకుండా మానసిక ఉల్లాసానికి కూడా దోహదపడతాయని అన్నారు. చిన్నప్పటి నుంచే చదువుతో పాటు ఏదో ఒక క్రీడలో నైపుణ్యం సాధిస్తూ ముందుకు సాగితే రాష్ట్ర, జాతీయ స్థాయిలో విజయాలు సాధించే అవకాశం ఉంటుందని విద్యార్థులకు సూచించారు. క్రమశిక్షణ, పట్టుదలతో క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్, స్థానిక సర్పంచ్ దావ తిరుపతి, పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్ రావు, హరిచరణ్ రావు, మౌనిక రావు, హరిచరణ్ తదితరులు పాల్గొన్నారు.

## హిసర్ ఎక్స్ ప్రెస్ కు తప్పిన పెను ప్రమాదం...

**సూర్య, జమ్మికుంట రూరల్**




సికింద్రాబాద్ నుండి హిసార్ వెళ్తున్న 22737 నెంబర్ గల ఎక్స్ ప్రెస్ రైలు ఇంజన్ చక్రం విరగడంతో జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామ శివారులో రైల్వే సిబ్బంది గమనించి ఎక్స్ ప్రెస్ ను నిలుపుదల చేయడంతో పెను ప్రమాదం తప్పింది. రాత్రి రెండు గంటల సమయంలో వెళ్తున్న రైలు ఇంజన్ ను గమనించిన సిబ్బంది తక్షణమే రైలు నిలిపివేయడంతో మరో రైలు ఇంజిన్ తీసుకువచ్చి మరమత్తులు చేశారు. ఈ సమయంలో వస్తున్న దక్షిణ్ ఎక్స్ ప్రెస్ ను కమలాపూర్ మండలం ఉప్పల్ వద్ద అధికారులు నిలుపుదల చేశారు. సకాలంలో సిబ్బంది స్పందించడం వల్ల పెను ప్రమాదం తప్పిందని రైల్వే అధికారులు పేర్కొన్నారు.

## పన్నుల వసూలు వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ - మున్సిపల్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ.**

**సూర్య మెట్‌పల్లి:-**



ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం సమయానికి అందేలా పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అధికారులకు సూచించారు. నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా వసూళ్లను పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ఎక్కువ కాలంగా బకాయిలు ఉన్న వారిపై ప్రత్యేక దృష్టి సారించి వసూళ్లు చేయాలని ఆదేశించారు.మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయాన్ని గురువారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలో జరుగుతున్న పన్నుల వసూళ్ల ప్రక్రియపై ఆయన సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. మున్సిపల్ పరిధిలో ఆస్తి పన్ను, నీటి పన్ను,ఇతర పన్నుల వసూళ్ల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.మున్సిపల్ పరిధిలో పన్నుల వసూళ్లలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, ప్రజలకు అవగాహన కల్పిస్తూ పన్నులు చెల్లించేలా ప్రోత్సహించాలని తెలిపారు. మున్సిపల్ సేవలను మెరుగుపరచడంలో పన్నుల వసూళ్లు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.

# సెయింట్ జోసెఫ్ స్కూల్లో ఎ ఐ ల్యాబ్ ప్రారంభం

**సూర్య జమ్మికుంట**

కరీంనగర్ జిల్లాలో మొట్టమొదటిగా జమ్మికుంట సెయింట్ జోసెఫ్ హై స్కూల్ లో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×) ల్యాబ్ ను గురువారం జమ్మికుంట మున్సిపాలిటీ చైర్మన్ ప్రశాంత్ కుమార్ ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో కబ్ కోడర్ సంస్థ సీఈఓ తిరుపతి నాయుడు పాఠశాల కరస్పాండెంట్ సునీల్ కుమార్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కబ్ కోడర్ సీఈఓ తిరుపతి నాయుడు విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×) యొక్క ఉపయోగాలు, భవిష్యత్తులో దాని ప్రాధాన్యం



సాంకేతిక రంగంలో ఉన్న అవకాశాల గురించి వివరంగా తెలియజేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకోవడం ద్వారా విద్యార్థులు భవిష్యత్తులో మంచి అవకాశాలను సాధించగలరని ఆయన పేర్కొన్నారు. పాఠశాల కరస్పాండెంట్ శ్రీ సునీల్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఈ ఏఐ ల్యాబ్ ను ప్రారంభించామని తెలిపారు. ఈ ల్యాబ్ ద్వారా విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకొని తమ ప్రతిభను అభివృద్ధి చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని పాఠశాలకు తమ సహకారాన్ని అందించారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా తల్లిదండ్రులు పాఠశాలకు సహకరించాలని కరస్పాండెంట్ సునీల్ కుమార్ అభ్యర్థించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సాంకేతిక విద్యపై ఆసక్తిని పెంచి కొత్త ఉత్సాహాన్ని నింపింది.

# గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనపై సర్పంచులు ప్రత్యేక శ్రద్ధ తో పని చేయాలి.

## - ఉపాధి హామీ పై కేంద్రం విధించిన ఆంక్షలు సడలించాలి. - ఎమ్మెల్యే సంజయ్ కుమార్.

**సూర్య జగిత్యాల**

గ్రామాల్లో కనీస మౌలిక వసతులైన త్రాగునీరు, విద్యుత్తు సరఫరా, సిసి రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు, డంపు యార్డుల నిర్మాణం తదితర ముఖ్యమైన అవసరాలను ఏర్పాటు చేసే విధంగా నూతన సర్పంచులు ప్రత్యేక శ్రద్ధతో పని చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల అర్బన్ మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు కార్యక్రమంలో భాగంగా గురువారం సర్పంచులకు అవగాహన కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధులు, అధికారులు సమిష్టిగా పని చేసి విజయవంతం చేయాలని అన్నారు. గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ లు వారి బాధ్యతలు నిర్వర్తించాలంటే గ్రామ ప్రజల సహకారం ముఖ్యమైనదనీ, గ్రామాల్లో పచ్చదనం పరిశుభ్రత త్రాగునీరు వీధి దీపాలు తదితర ముఖ్య వసతులు సక్రమంగా అందించే విధంగా ప్రజాప్రతినిధులు ప్రాధాన్యం



ఇవ్వాలన్నారు. వేసవి కాలంలో గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా త్రాగునీటి వృధాను అరికట్టాలనీ, గ్రామాల్లో డంపింగ్ యార్డ్ నిర్వహణ పటిష్టంగా అమలుచేయాలని ,గ్రామంలో చెత్త సేకరణలో తడి పొడి చెత్త వేరుగా చేసి ప్రజల నుండి తీసుకోవాలి, తద్వారా గ్రామంలో కంపోస్టు ఎరువు తయారు అవుతుందనీ, గ్రామానికి లాభం చేకూరుతుందఎ న్నారు. గ్రామంలో ప్లాస్టిక్ వేరుచేసి ఇవ్వడం ద్వారా రీసైక్లింగ్ చేసే అవకాశం ఉంటుంది అని,చెత్త తో పాటే ఇవ్వడం వల్ల కరగదు అని అన్నారు. గ్రామాల్లో వేసవి సమయంలో పల్లె ప్రకృతి వనాలు మొక్కలు చెట్ల పరిరక్షణకు ప్రాముఖ్యత ఇస్తూ నీటితడులు అందించాలన్నారు. ప్రతి వారం గ్రామాల్లో డ్రై డే నిర్వహించి నిలువ నీటిని శుభ్రం చేయడం ద్వారా రోగాలు రాకుండా,దోమలు పెరగకుండా చూడవచ్చునీ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రజాప్రతినిధులు అధికారులు ప్రభుత్వం రూపొందించిన అంశాలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ అధికారుల ద్వారా సమన్వయం చేసుకొని గ్రామ అభివృద్ధికి ఉపయోగించుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీఎస్టీ రూపంలో పన్నులు చెల్లిస్తుందని తెలంగాణ రాష్ట్రానికి 40 శాతం ఇస్తుందని హక్కుగా రావాల్సిన వాటా మాత్రమే మనకు వస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పేరు మార్చి కఠిన నిబంధనలు అమలు చేయడం వల్ల రాష్ట్రాలకు ఇబ్బందిగా మారిందని అట్టి నిబంధనలను సడలించాలని ఈ సందర్భంగా కోరారు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో ఎం పి ఓ వాసవి, సూపరిండెంట్ శ్రీనివాస్, పంచాయతీరాజ్ ఏఈ విజయ్ , ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వినయ్, హౌసింగ్ ఏ ఈ భార్గవ్ ,సర్పంచులు మహేష్,గంగాధర్, సురేందర్,తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ పార్వతి రాజరాజేశ్వర దేవాలయ రెండో వార్షికోత్సవం

**సూర్య, వీణవంక**

వీణవంక మండల పరిధిలోని మామిడాలపల్లి గ్రామంలో వెలసిన శ్రీ పార్వతి రాజరాజేశ్వర దేవస్థాన రెండో వార్షికోత్సవ వేడుకలు గురువారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో తెల్లవారుజాము నుంచే ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు.?ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవతో ప్రారంభమైన వేడుకలు, నిత్యాభిషేకం, అర్చన, మంగళహారతి కార్యక్రమాలతో కొనసాగాయి. అనంతరం ఉదయం 8 గంటల నుండి ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ వినోద్ కుమార్ శాస్త్రి, మల్లికార్జున స్వామిల ఆధ్వర్యంలో పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. విఘ్నేశ్వర పూజతో యాగాన్ని ప్రారంభించారు. 108 కలశాలతో ప్రత్యేక ఆరాధన చేశారు. లోక కల్యాణార్థం భక్తులు సామూహికంగా హోమంలో పాల్గొన్నారు. హోమ అనంతరం పూర్ణాహుతి, మంగళహారతి ఇచ్చి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. ?ఈ వేడుకల్లో గ్రామ సర్పంచ్ శ్రీరామోజు చంద్రమౌళి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన భక్తులకు, గ్రామస్తులకు, కమిటీ సభ్యులకు ఆలయ చైర్మన్ గుడిపాటి రాజిరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. భక్తుల రాకతో మామిడాలపల్లి గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక పై దృష్టి సారించండి

## - ఎంపిడిఓ బద్రి శైలజ రాణి

**సూర్య, సెంటినరీ కాలనీ**

ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక పై దృష్టి సారించాలని రామగిరి మండల ఎంపిడిఓ బద్రి శైలజరాణి అన్నారు. రామగిరి ఎంపిడివో కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో ఎంపిడిఓ బద్రి శైలజ రాణి సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక ( 99 రోజుల ప్రోగ్రాం) కి సంబంధించిన షెడ్యూల్ వివరాలు తెలియజేశారు. ఈ నెల 06వ తేదీ నుంచి 16వ తేదీ వరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించాలని ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక నిర్వహించాలని తెలిపారు. ఈ నెల 06వ తేదీన అన్ని మండల, గ్రామ పంచాయతీ కార్యాలయాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా, స్క్రాప్, పనికి రాని వస్తువులు అమ్మి వేయాలని సూచించారు. అలాగే గ్రామ పంచాయతీ పరిధిలో ఈ నెల 16వ తేదీన పారిశుధ్యం, ఓహెచ్ఎస్ఆర్ వాటర్ ట్యాంక్ లు శుభ్రపరచడం, పిపివి లు, సెగ్రిగేషన్ షెడ్స్, డ్రైనేజీ, సోక్ పిట్స్ నిర్మాణాలు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మూల సమ్మిరెడ్డి, ఏఈపిఆర్ వరలక్ష్మి, సూపరింటెండెంట్ దేవరకొండ ఉమేష్, ఈసి వరకోళ్ల మౌనిక, మండల స్థాయి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.





# గౌడ సోదరులకు కాటమయ్య కిట్లు పంపిణీ

**సూర్య - మానకొండూర్ :**

ఈదులు,తాళ్లు ఎక్కి కల్లు గీసే గౌడ సోదరుల కోసం 'కాటమయ్య రక్ష' కిట్లను ఎక్సైజ్ ఎస్సై భారతి అందించారు.గురువారం మానకొండూర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీనివాస్ నగర్, జగ్గయ్యపల్లి సదాశివపల్లి,మానకొండూరు గ్రామాలకు చెందిన గౌడ సోదరులకు 69 కాటమయ్య కిట్లు పంపిణీ చేసి మాట్లాడారు చెట్టు ఎక్కి కల్లు గీసే క్రమంలో చాలాసార్లు ప్రమాదాల బారిన పడి గీత కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారని ప్రమాదాల నివారణకు కాటమయ్య కిట్లను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రమాదాలను నివారించేందుకు ఆధునికతను జోడించి సేఫ్టీ కిట్లను ప్రభుత్వం తయారు చేసి అందిస్తుంది అని తెలిపారు. గీత కార్మికులు సులువుగా తాటి చెట్లు ఎక్కేలా ఈ కిట్లను రూపొందించారు అని చెప్పారు.ప్రమాదవశాత్తు తాటి చెట్ల మీద నుంచి కింద పడకుండా ఈ పరికరాల్లో అత్యాధునిక టెక్నాలజీని వినియోగించారు ఒక్కో కిట్లో మొత్తం 6 పరికరాలు ఉంటాయి అని తాడు, క్లిప్పులు, హ్యాండిల్స్, స్లింగ్ బ్యాగ్, లెగ్ లూప్ వంటివన్నీ వేర్వేరుగా ఉంటాయి అని వివరించారు. ప్రస్తుతం గీత కార్మికులు ఉపయోగిస్తున్న సాంప్రదాయ కిట్ల తరహాలోనే ఈ పరికరాలు ఉంటాయి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాసనగర్ సర్పంచ్ ఎరుకల శ్రీనివాస్ గౌడ్, మాజీ జెడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్, బీసీ వెల్ఫేర్ అధికారులు నవీన్,సునీల్, వరుణ్,సంఘం అధ్యక్షులు బండి చంద్రయ్య,నాగుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా అయ్యప్పస్వామి ఆలయ వార్షికోత్సవం..

## - పంచామృతాలతో స్వామివారికి అభిషేకాలు.

## - ఆలయంలో శాంతి యజ్ఞం

**సూర్య మెట్‌పల్లి:-**



పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయ 30వ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి ఆలయ వ్యవస్థాపకులు,కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు-సరోజమ్మ దంపతులు ఆలయ వార్షికోత్సవంలో యజ్ఞ అర్చకులు నారంబట్ల హరి ప్రసాద్ శర్మ వేదమంత్రోచరణల మధ్య యజ్ఞం, గణపతి,అయప్పస్వామి,సుబ్రహ్మణ్య స్వామి,తదితర మూలవిరాట్ లకు 108 కళశాలతో పంచామృత అభీషేకలు చేశారు. అనంతరం యజ్ఞ పూర్ణహుతి చేసీ భక్తులకు తీర్థ ప్రసాదలు అందచేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, అర్చకులు అశోక్ శర్మ, నారంబట్ల భరద్వజ శర్మ,సాగర్ శర్మ, కార్యనిర్వాహక అధ్యక్షుడు గంగుల వివేక్, అలయ కమిటీ అధ్యక్షుడు దోమ్మటి ప్రవీణ్, ఉపాధ్యక్షుడు అంకతి భరత్ కుమార్, కోశాధికారి బండారి మారుతి,గురుస్వాములు మంత్రి అంజయ్య, అయ్యప్పస్వామి ఆలయ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల మహనీయుడు బుర్ర కొండయ్య

## - ఉపసర్పంచ్ ముంజం నరేష్

**సూర్య, ఎలిగేడు**



బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి ఎన్నో పోరాటాలు చేసిన మహనీయుడు బుర్ర కొండయ్య అని ఎలిగేడు గ్రామ ఉపసర్పంచ్ ముంజం నరేష్ అన్నారు. గురువారం బుర్ర కొండయ్య రెండో వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీత కార్మికుల హక్కుల సాధనకు, నిరుపేద ప్రజల సంక్షేమం కోసం బుర్ర కొండయ్య అలుపెరుగని పోరాటాలు చేశారని తెలిపారు. ఆయన చేసిన సేవలు ఈ ప్రాంత ప్రజల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి నిస్సి క్రిస్టినా, ఎలిగేడు ప్రభుత్వ పాఠశాల మాజీ విద్యా కమిటీ చైర్మన్ అడ్డగుంట తిరుపతి గౌడ్, పలు సంఘాల నాయకులు కవ్వంపల్లి నారాయణ, సంపత్, నరేందర్, కేక్కర్ల చందు గౌడ్, పురుషోత్తం అజయ్ గౌడ్, తాటి పెల్లి సతీష్ బాబు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఆరోగ్యానికి వంద రోజుల హెల్త్ మిషన్

## - జిల్లా వైద్యాధికారి డాక్టర్ గుజ్జుల సుజాత

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

మహిళల ఆరోగ్యంపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలోని మెడికల్, డీఎంఈ, తెలంగాణ వైద్య విధాన పరిషత్ విభాగాల ద్వారా హెల్త్ మిషన్-100' పేరుతో వంద రోజుల పాటు ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహించేందుకు జిల్లా వైద్యాధికారి డాక్టర్ జి సుజాత అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా 'టీ-డయాగ్నో స్టిక్స్' ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళ లకు రోగ నిర్ధారణ పరీక్షలు చేయనున్నారు. విజన్-2047లో భాగంగా ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ఈ 100 రోజుల ప్రత్యేక హెల్త్ స్క్రీనింగ్, అవగాహన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ నెల 4వ తేదీ నుంచి జూన్ 9వ తేదీ వరకు నాలుగు దశల్లో ఈ సేవలు అందుబాటులో ఉంటాయి. జిల్లాలో ఉన్న సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలు అందరికీ 30 రకాల రోగ నిర్ధారణ పరీక్షలు స్పెషలిస్ట్ డాక్టర్ల చేత నిర్ధారణ చేసి చికిత్సలు అందిస్తారు .

**- నాలుగు దశల్లో ఈ కార్యక్రమం**



మొదటి దశ (మార్చి 6-31) ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెడిసిన్, గైనకాలజీ, పీడియాట్రిక్, కంటి, ఎముకలు, దంత వైద్య నిపుణులతో ప్రత్యేక సేవలు అందిస్తారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రుల్లో వృద్ధాప్య చికిత్స శిబిరాలు, స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తారు. విద్యార్థులకు కంటి చూపు పరీక్షలు, పోషకాహార అవగాహన, వ్యాధి నిరోధక టీకాల తనిఖీలు చేపడతారు.రెండవ దశ (ఏప్రిల్ 1-15): క్యాన్సర్ను నోటిఫైడ్ వ్యాధిగా ప్రకటించి, క్యాన్సర్ కేర్ పాలసీని విడుదల చేస్తారు. క్యాన్సర్ రిజిస్ట్రీ ఏర్పాటు, ఆరోగ్య మహిళ పథకం కింద స్క్రీనింగ్ క్యాంపులు, జిల్లా డే-కేర్ క్యాన్సర్ కేంద్రాల్లో కీమోథెరపీ సేవల మ్యాపింగ్ చేస్తారు.మూడవ దశ (ఏప్రిల్ 16 మే 15): వేసవిలో వచ్చే వడదెబ్బ, అతిసారం వంటి సమస్యలపై దృష్టి సారిస్తారు. టీబీ (క్షయ) కేసులు గుర్తింపు, పోషకాహారం అందించడం, అంటువ్యాధుల నియంత్రణపై ప్రత్యేక చర్యలు చేపడతారు.

నాలుగవ దశ (మే 16-జూన్ 9) :ఫుడ్ సేఫ్టీ మేళాలు నిర్వహించి ఈటింగ్ రైట్ టూల్ కిట్ విధానాలపై ప్రజలలో విస్తృతమైన అవగాహన కల్పిస్తారు.ఈ వంద రోజుల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు వైద్య ఆరోగ్య శాఖ, డీఎంఈ, టీవీవీపీ విభాగాల నిపుణుల పర్యవేక్షణలో పంటి,కంటి, స్త్రీ వ్యాధి నిపుణుల ను ఆర్. బి .ఎస్. కే. టీములతో అనుసంధానం చేసి గవర్నమెంట్ రెసిడెన్షియల్ స్కూల్స్ లో ఫేస్ వన్లో పరీక్షలు నిర్వహించి వారికి మెనుస్ట్రువల్ హైజిన్,హెల్త్ హైజిన్ అవేర్నెస్, రక్తహీనత పైన స్ట్రెస్ మేనేజ్మెంట్ పైన అవగాహన కల్పిస్తారు. మానసిక సమస్యల కోసం టెలీ మానస్ 14416 అనే టోల్ ఫ్రీ నెంబర్కు కాల్ చేస్తే అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తారని దీనికోసం జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ నరేంద్ర, డాక్టర్ రాజేందర్ రెడ్డి, ఎన్ హెచ్ ఎఫ్ డి పి ఓ రవీందర్, ఆరోగ్య విద్యా బోధకులు భూమేశ్వర్ తరాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## వికసిత భారత యూత్ పార్లమెంట్ పోటీలలో పాల్గొనండి

**సూర్య సిరిసిల్ల టౌన్**




భారత్ యూత్ పార్లమెంట్ 2026 రాజన్న సిరిసిల్ల జిల్లా పార్లమెంటు పోటీలలో పాల్గొనాలని శాతవాహన యూనివర్సిటీ ఎంఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఈ.మనోహర్,రాజన్న సిరిసిల్ల జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ మనోహర్, డాక్టర్ డి.విజయ్ కుమార్లు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు వికసిత భారత యూత్ పార్లమెంట్ సిరిసిల్ల జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనాలని సిరిసిల్ల జిల్లాలోని డిగ్రీ,ఇంజనీరింగ్, నర్సింగ్ కళాశాలలో విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులంతా భారత దేశ అభివృద్ధిలో పాలుపంచుకుంటూ అభిప్రాయాలను నిర్భయంగా వెల్లడించాలని కోరారు.జిల్లా స్థాయి యూత్ పార్లమెంట్ పోటీలలో కళాశాల విద్యార్థిని, విద్యార్థులు తమ అభిప్రాయాలను నిర్భయంగా తెలియజేసి జాతి అభివృద్ధిలో పాలుపంచుకోవాల ని,ఈ పోటీలు ఈనెల 9న వికాస్ డిగ్రీపీజీ కళాశాల సిరిసిల్లలో నిర్వహిస్తున్నామని తెలిపారు .పోటీల ముఖ్య ఉద్దేశం 50 సంవత్సరాల ఎమర్జెన్సీ,భారతదేశ ప్రజాస్వామ్య నికి ఇచ్చే పాఠాలు అనే అంశంపై విద్యార్థిని,విద్యార్థులు మూడు నిమిషాల పాటు ఉపన్యసించవలసి ఉంటుందని పోటీలో ఐదుగురిని విజేతలుగా ప్రకటించి రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తారని,తదుపరి జాతీయ స్థాయిలో ముగ్గురికి పాల్గొనే అవకాశం ఉంటుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మేరా భారత్ జిల్లా అధికారి ఎం.వెంకట రాంబాబు, ఎస్ఆర్ఆర్ గవర్నమెంట్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ అధ్యాపకులు బి.ఎలిజబెత్ రాణి,అధ్యాపకులు,నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఈ నెల 15న కాన్షిరాం జయంతిని జయప్రదం చేద్దాం

**సూర్య సిరిసిల్ల టౌన్**

బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్య కాన్షిరాం జయంతి పురస్కరించుకొని ఈనెల 15న సిరిసిల్లలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎలగందుల వెంకన్న,జిల్లా అధ్యక్షులు కొమ్మెట అశోక్ తెలిపారు.గురువారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు కొమ్మట అశోక్ మాట్లాడుతూ ఈనెల 15న బీఎస్పీ వ్యవస్థాపకులు కాన్షిరాం జయంతిని పురస్కరించుకొని సిరిసిల్లలో 5000 మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈనెల 6న సిరిసిల్ల రెండో బైపాస్ లోని కామాక్షి బ్యాంకెట్ హాల్లో సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. రానున్న ఎంపిటిసి,జడ్పిటిసి ఎన్నికల్లో పార్టీ బలోపేతం కోసం,అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశానికి జిల్లాలోని బీఎస్పీ నాయకులు,ముఖ్య నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రం శేఖర్,జోనల్ చీఫ్ కోఆర్డినేటర్ నిషాని రామచంద్రం,పార్లమెంటుకు సంబంధించిన రాష్ట్ర స్థాయి నాయకులు,జిల్లా అధ్యక్షులు హాజరవుతున్నట్లు వారు తెలిపారు.అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎనగందుల వెంకన్న మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు.కాన్షిరాం చూపిన బాటలో నడిచి బహుజన రాజ్యాన్ని సాధించుకోవడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ నియోజక వర్గాల ముఖ్య నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్య లో పాల్గొని బహిరంగ సభ విజయ వంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో బీఎస్పీ నాయకులు లింగంపల్లి మహేష్లు పాల్గొన్నారు.

# ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలపై సమీక్ష సమావేశం

**సూర్య - ఎలిగేడు**

ఎలిగేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీడీవో భాస్కర్ రావు ఆధ్వర్యంలో సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక (99 రోజుల కార్యక్రమం) అమలుపై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు, ప్రజా ప్రతినిధులకు మార్గదర్శకాలు ఇచ్చారు.ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మార్చి 6 నుండి మార్చి 16 వరకు ప్రతి గ్రామపంచాయతీలో ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. రేపు అన్ని గ్రామపంచాయతీలలో వార్డు సభ్యులతో సమావేశాలు



ఏర్పాటు చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. అదే విధంగా సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా ఉపాధి హామీ కూలీల సంఖ్యను పెంచడం, గ్రామాల్లో టాక్స్ కలెక్షన్ను 100 శాతం పూర్తి చేయడం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతి, పారిశుద్ధ్య కార్యక్రమాల అమలు, వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి అవసరాల ఏర్పాట్లు, నర్సరీల నిర్వహణ వంటి అంశాలపై సమీక్ష నిర్వహించి

సర్పంచ్లు, కార్యదర్శులకు అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఆర్డీఓ (ఏపిడీ) ప్రవీణ్ కుమార్, ఎంపీఓ కిరణ్, ఏపీవో సదానందం, మండలంలోని సర్పంచ్లు, కప్పల ప్రవీణ్, ఏలేటి వెంకటరెడ్డి, పల్లెర్ల వెంకటేష్ గౌడ్, బాపయ్య, రమాదేవి, కొమురయ్య, గంగ జాముని, సిద్ద తిరుపతి, గోపు రజిత, రంగు లత, దుగ్యాల వాణి,రామిడి శైలజ, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ముస్తాబాద్ యూనియన్ బ్యాంక్లో ప్రాంకింగ్ ఫీజుల గోల

**- 200కు బదులు 400 వసూళ్లు?**

**- ప్రశ్నించగా "ఎవరికి చెప్పుకుంటావో చెప్పు" అంటూ సమాధానం**

**- ఖాతాదారుల ఆగ్రహం**

**సూర్య,ముస్తాబాద్**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముస్తాబాద్ శాఖలో గోల్డ్ లోన్ కోసం వెళ్లిన ఖాతాదారులకు ఫ్రాంకింగ్ చార్జీల పేరుతో అధిక వసూళ్లు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.సాధారణంగా 200 ఉండాల్సిన ఫ్రాంకింగ్ ఫీజుకు 400 గోల్డ్ స్మిత్ భరత్ వసూలు చేస్తున్నారని బాధితులు చెబుతున్నారు.అదనంగా మరో 200 తీసుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.ఈ విధంగా రెట్టింపు వసూళ్లతో ఖాతాదారులు ఇబ్బందులు పడుతూ,లక్షల్లో డబ్బు దండుకుంటున్నారని అంటున్నారు.ఫ్రాంకింగ్ సేవలను సిద్దిపేట నుంచి తీసుకొచ్చి ముస్తాబాద్ యూనియన్ బ్యాంక్లోనే విక్రయాలు చేస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అసలు బ్యాంకులోనే ఫ్రాంకింగ్ చేయవచ్చా? అనే ప్రశ్నలకు స్పష్టత ఇవ్వకుండా, "ఎవరికి చెప్పుకుంటావో చెప్పు" అంటూ సమాధానం ఇస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు దర్యాప్తు చేసి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఖాతాదారులు కోరుతున్నారు.

## వాణినికేతన్ హై స్కూల్లో పది విద్యార్థుల వీడ్కోలు హంగామా

**సూర్య,ఇల్లంతకుంట**



మండల కేంద్రంలోని వాణినికేతన్ హై స్కూల్లో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు హంగామా గురువారం కొన సాగింది. పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలు అంటే భయాన్ని విడిచి పెట్టాలన్నారు. సమయాన్ని సద్వినియోగం చేసుకున్న విద్యార్థులు ఉత్తములుగా నిలుస్తారని పేర్కొన్నారు. 9వ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు చెప్పడం మంచి సంప్రదాయమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్షల ప్యాడ్లు, పెన్నులను పంపిణీ చేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనిధి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రమేష్, రాజు, సంతోష్, తిరుపతి, రాజు, శోభ, సుమంగళి, రేఖ, మహాలక్ష్మి, లావణ్య, సునంద, కళ్యాణి, షమీమా, రేణుక, జలజ, శాంత, పద్మ, మౌనిక, రేణుక, స్వాతి, సునీతల తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజుపేటలో బోరు మోటర్ ప్రారంభం

**సూర్య, గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం రాజుపేటలో మంచినీటి సమస్య తీర్చేందుకు ఎంపీటీసీ నిధులతో సింగిల్ ఫేజు బోరు మోటర్ పంప్ సెట్ను గురువారం రాజుపేట గ్రామ సర్పంచ్ అంకతి శిరీష,ఉప సర్పంచ్ బండి రాజశేఖర్ లతో కలిసి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ.. గ్రామంలోని నీటి ఎద్దడిని తాగునీటి సమస్యను తీర్చాలని సింగిల్ ఫేస్ పంప్ సెట్ను మంజూరు చేయాలని రాజుపేట గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు ఎంపీటీసీ నిధులతో ఈ బోరు మోటర్ పంప్ సెట్ ను మంజూరు చేయడం జరిగిందని అన్నారు. తాగునీటి సమస్య తీర్చేందుకు మంజూరు చేసి ప్రారంభించిన పర్శ హన్మాండ్లు కు మహిళలు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంకతి శిరీష నరేష్ ఉపసర్పంచ్ బండి రాజశేఖర్ ఏఎంసీ డైరెక్టర్ అల్లె రాజం వార్డు సభ్యులు దిడ్డి నవీన్, అల్లె సత్యం, ముడికె సురేష్ కాంగ్రెస్ నాయకులు దిద్ది నవీన్,అల్లే రాజయ్య, రాజు,ముడికె బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## సిహెచ్సి సందర్శించిన సర్పంచ్ మల్లు గారి పద్మ

**సూర్య, గంభీరావుపేట**



మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం గంభీరా వుపేట మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ సందర్శించి, వైద్యులు వైద్య సిబ్బంది ప్రజలకు అందించే సేవలను గురించి వివరంగా తెలుసుకుని, ఆసుపత్రికి వచ్చే నిరు పేదలకు శ్రద్ధగా వైద్య సేవలు అందించాలని సిబ్బందిని కోరారు. ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన సమస్యలు ఉంటే ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకురావాలని సర్పంచ్ పద్మ తెలుపగా, విద్యుత్ దీపాల కొరత సమస్యను వైద్య సిబ్బంది తెలుపగా వెంటనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. నూత న పిహెచ్సి భవన నిర్మాణం ప్రారంభానికి అధికార ప్రభుత్వ ప్రతినిధులతో మాట్లాడుతున్నామని, త్వరలో ప్రారంభ కార్యక్రమంకు ప్రయత్నిస్తున్నామని, ప్రభుత్వ ఆసుపత్రి సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మల్లు గారి పద్మ కోరారు.

# గోదావరి పుష్కరాల కోసం సమగ్ర డీపీఆర్

**-గోదావరి తీర ప్రాంతాలను పరిశీలించిన నగర మేయర్ మహంకాళి స్వామి**

**సూర్య-గోదావరిఖని**

వచ్చే ఏడాది జూన్ మాసంలో ప్రారంభం కానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని ఘాట్‌ల నిర్మాణం, భక్తుల సౌకర్యార్థం అవసరమైన మౌలిక వసతుల కల్పన కోసం సమగ్ర డీపీఆర్ (డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్) తయారు చేయనున్నట్లు రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి తెలిపారు. శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు ఈ చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. మున్సిపల్, నీటి పారుదల శాఖ ఇంజనీర్లు, కార్పొరేటర్లు, కన్సల్టెన్సీ సంస్థ ప్రతినిధులతో కలిసి మేయర్ గోదావరిఖని పుష్కర ఘాట్, మల్కాపూర్ శివారు, సింగరేణి ఇంటేక్ వెల్, గోలివాడ, జనగామ తదితర ప్రాంతాల్లో గోదావరి నదీ తీరాన్ని సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పన్నెండు సంవత్సరాలకు ఒకసారి వచ్చే గోదావరి



పుష్కరాల సందర్భంగా పుష్కర స్నానానికి రాష్ట్ర నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు రామగుండానికి తరలివచ్చే అవకాశం ఉంది అని అన్నారు. వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా సకాలంలో పనులు ప్రారంభించి పూర్తి చేయాలని ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఆదేశించారని తెలిపారు. ఆ మేరకు డీపీఆర్ తయారీ కోసం ఇంజనీర్లతో కలిసి నదీ తీర ప్రాంతాలను పరిశీలిస్తున్నామని చెప్పారు. ఏడాది ముందుగానే ప్రతిపాదనలు సిద్ధం చేసి ఎంఎల్ఏ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి సమర్పించి నిధులు మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పుష్కరాల ప్రారంభానికి ఆరు నెలల ముందే అవసరమైన సౌకర్యాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు చేపట్టనున్నట్లు వివరించారు. మేయర్ వెంట డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, కార్పొరేటర్లు, నగర పాలక సంస్థ సూపరింటెండింగ్ ఇంజనీర్ గురువీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పీవీ.రామన్, డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, డీఈఈలు షాభాజ్, జమీల్, చంద్రమౌళి, టీపీఎస్ నవీన్, నీటి పారుదల శాఖ డీఈ శరత్‌బాబు, నాయకులు సింగరేణి శ్రీనివాస్, ఎస్కే కన్సల్టెన్సీ ప్రతినిధి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా అంతకుముందు పుష్కర ఘాట్‌ల నిర్మాణంపై ఎస్కే కన్సల్టెన్సీ రూపొందించిన మ్యాప్‌ను మేయర్ మహంకాళి స్వామి నగర పాలక సంస్థ కార్యాలయంలో పరిశీలించారు.

# రామగుండం ఎన్‌టీపీసీ లో జాతీయ భద్రతా దినోత్సవం

**-'జీరో ఇన్సిడెంట్' లక్ష్యంతో భద్రతా ప్రమాణాలు పాటించాలని -ప్రాజెక్టు హెడ్ చందన్ కుమార్ సమంతా**

**సూర్య-గోదావరిఖని:**

ఎన్‌టీపీసీ రామగుండం, తెలంగాణ యూనిట్లలో 55వ జాతీయ భద్రతా దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఉద్యోగులు, సహాయక సిబ్బంది, సీఐఎస్ఎఫ్ సిబ్బంది, కార్మికులు ఉత్సాహంగా పాల్గొని కార్యాలయాల్లో భద్రతా ప్రమాణాల పట్ల తమ కట్టుబాటును పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమానికి ప్రాజెక్టు హెడ్ చందన్ కుమార్ సమంతా (ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏజీఎం (సేఫ్టీ) స్వాగత ప్రసంగం చేస్తూ ఎన్‌టీపీసీ స్టేషన్ల భద్రతా పనితీరును వివరించారు. సంస్థ కార్యకలాపాల్లో భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఉందని, భద్రతా విధానాల్లో నిరంతర మెరుగుదల అవసరమని తెలిపారు. తదనంతరం ప్రాజెక్టు హెడ్ చందన్ కుమార్ సమంతా భద్రతా జెండాను ఆవిష్కరించి ప్రసం గించారు. ఈ సంవత్సరం భద్రతా దినోత్సవం థీమ్ "భద్రతను



పెంపొందించడానికి వ్యక్తులను నిమగ్నం చేయండి, బోధించండి, శక్తివంతం చేయండి" ను ప్రస్తావిస్తూ భద్రతా అవగాహన, సిబ్బంది చురుకైన భాగస్వామ్యం ఎంతో ముఖ్య మని వివరించారు. పనిస్థలాల్లో ప్రమాదకర పరిస్థితులు కనిపిస్తే వెంటనే పనిని ఆపే హక్కు ఉద్యోగులకు ఉండాలని, భద్రతా సంస్కృతిని మరింత బలోపేతం చేయాలని సూచించారు. అన్ని విభాగాధిపతులు భద్రతా సందేశాన్ని ప్రతి ఉద్యోగి, కార్మికుడికి చేరేలా చర్యలు తీసుకోవాలని, 'జీరో ఇన్సిడెంట్' లక్ష్యాన్ని సాధించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భద్రతా ప్రతిజ్ఞను తెలంగాణ ఓఅండ్ఎం జనరల్ మేనేజర్ ముకుల్ రాయ్ ఆంగ్లంలో, రామగుండం ఓఅండ్ఎం జనరల్ మేనేజర్ మనీష్ అగర్వాల్ హిందీలో, తెలంగాణ ఏజీఎం (ఆపరేషన్) కె.లింగయ్య తెలుగులో చదివించి అందరితో చేయించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, కార్మికులు ఉత్సాహంగా పాల్గొనడం ద్వారా ఎన్‌టీపీసీ రామగుండం, తెలంగాణ యూనిట్లు కార్యాలయాల్లో అత్యున్నత భద్రతా ప్రమాణాలను పాటించాలన్న తమ నిబద్ధతను మరోసారి వెల్లడించాయి. ఇంకా ఈ కార్యక్రమంలో రామగుండం, తెలంగాణ యూనిట్ల జనరల్ మేనేజర్లు, సీఐఎస్ఎఫ్ అధికారులు, వివిధ విభాగాధిపతులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఎగ్జామ్ కిట్స్ పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలోని కలవచర్ల ప్రభుత్వ పాఠశాలలో గురువారం రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు-శైలజ రామయ్యార్ దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు ఒర్రె స్వరూప- సదయ్య ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ కిట్స్ పంపిణీ చేశారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. భవిష్యత్తుకు పునాది పదవ తరగతి అని ప్రతి విద్యార్థి శ్రద్ధ ఏకాగ్రతతో చదివి ఉత్తీర్ణులు కావాలన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గంట వెంకట రమణారెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కండె పోచం, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రెండ్ల కృష్ణమూర్తి, వార్డు సభ్యులు గోనె రాము యాదవ్,బండ సంపత్,నాయకులు వీరవేణి రాజమౌళి, కొలిపాక సత్తయ్య,వేము కనకయ్య, వేముల వెంకటేశ్వర్లు, జంగిలి తిరుపతి,ఆసం రాజు, మెట్టు ప్రభాకర్, కన్నూరి సంపత్, యాట సందీప్, ఆర్ల శ్రవణ్ కుమార్,కంది మహేష్, బూడిద రాజేందర్, గొట్టెముక్కల మల్లేష్, పోలుదాసరి మహేష్,జంగిలి సది , కొట్టే నాగరాజు,మామిడి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు అవగాహన

**- గ్లూకోస్, మందులు పంపిణీ**

**సూర్య - ఎలిగేడు**



మండలంలోని ఎలిగేడు గ్రామంలో గురువారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వేసవి కాలంలో ఎండ తీవ్రత అధికంగా ఉండే నేపథ్యంలో కూలీలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ పనులు చేయాలని అధికారులుచెప్పారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఓ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పని సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తాగునీరు ఎక్కువగా తీసుకోవడం, ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో విరామాలు తీసుకోవడం వంటి అంశాలపై కూలీలకు వివరించారు. కూలీలు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ పనులు చేయడం చాలా ముఖ్యమని సూచించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పనుల్లో పాల్గొంటున్న కూలీలకు గ్లూకోస్ ప్యాకెట్లు, టాబ్లెట్స్ పంపిణీ చేశారు. ఎండ తీవ్రతలో పని చేసే కూలీలు ఆరోగ్యంగా ఉండాలని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలిగేడు గ్రామ సర్పంచ్ కప్పల ప్రవీణ్, ఎంపీడీవో భాస్కరరావు, పంచాయతీ కార్యదర్శి అంజలి, ఏపీవో సదానందం, వార్డ్ మెంబర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు రూ.15వేలు అందించాలి

**-కమాన్ పూర్ సర్పంచ్ ల వినతి....**

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలోని పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు రూ.15 వేలకు పెంచాలని కమాన్ పూర్ మండల సర్పంచులు ఎంపీడీవో సాధినేని ప్రియాంకకు గురువారం వినతిపత్రం సమర్పించారు. పారిశుద్ధ్య కార్మికులకు రూ.9500 మాత్రమే ప్రభుత్వం చెల్లిస్తుందని, దీంతో వారి జీవితాలను రూ.15 వేలకు పెంచాలని కోరారు. పారిశుద్ధ్య కార్మికులు రాత్రనకా...పగలనకా పని చేయడం జరుగుతుందని, మురికి కాలువలో సైతం వారు పని చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కాలంలో రూ.9500 ఎటూ సరిపోవని, వారి కుటుంబాలకు సరిపోయేంత సుమారు రూ.15 వేలకు పెంచితే కుటుంబ పోషణ కు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు రంగు సత్యనారాయణ గౌడ్(కమాన్ పూర్), షీలారపు మల్లయ్య (గొల్లపల్లె), జంగిలిపోచాలు (గుండారం), పోల్ దాసరి వనిత( జూలపల్లి), పల్లె మాధవి( పెంచికలపేట), గుమ్మడి శ్రీనివాస్( రొంపికుంట), పొన్నగంటి కుమార్ (నాగారం ), బొంగోని సదయ్య (పేరపల్లి ), బంగారు కళ్యాణి(సిద్ది పల్లె), తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**-ఎంపీడీవో సాధినేని ప్రియాంక**

**సూర్య, సెంటినరీ కాలనీ**



గ్రామాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎంపీడీవో సాధినేని ప్రియాంక అన్నారు. గురువారం కమాన్ పూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్పంచులచే ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రభుత్వం ఇటీవలే ప్రకటించిన 99 రోజుల ప్రభుత్వ కార్యాచరణ అమలుపై ప్రతి ఒక్క సర్పంచ్ బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. దీని గ్రామస్థాయిలో కట్టుదిట్టంగా అమలు చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాల ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. మార్చి 6 నుండి 16 వరకు పెండింగ్లో ఉన్న పూర్తి ఫైల్ క్లియరెన్స్ చేయాలని ఆయా గ్రామాల కార్యదర్శులపై ఉందని ఆమె అన్నారు. అలాగే గ్రామాల్లో పారిశుద్ధ్యం తప్పకుండా చేయించాలని మురికి కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని అలాగే త్రాగునీటిలో క్లోరినేషన్ చేయాలని పేర్కొన్నారు. వేసవికాలంలో తాగునీటి సమస్య లేకుండా చూసే బాధ్యత ప్రతి సర్పంచ్ పై ఉందని తమ దృష్టికి తీసుకువస్తే దాన్ని అమలు చేస్తామని అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలయ్యేలా చూడాలని సర్పంచ్లను కోరారు. నర్సరీలో పనులు చక చక అయ్యేలా చూడాలని ఆమె సూచించారు. ఇంటి పన్నులు 100% వసూలయ్యేలా చూడాలని ఆమె అన్నారు. ఈ సమావేశంలో ఎం పి ఓ సౌమ్య, ఏపీవో లావణ్య, సర్పంచులు రంగు సత్యనారాయణ గౌడ్, (కమాన్ పూర్) షీలారపు మల్లయ్య (గొల్లపల్లె), జంగిలిపోచాలు (గుండారం), పోల్ దాసరి వనిత( జూలపల్లి), పల్లె మాధవి( పెంచికలపేట), గుమ్మడి శ్రీనివాస్( రొంపి కుంట) పొన్నగంటి కుమార్ (నాగారం )బొంగోని సదయ్య (పేరపల్లి )బంగారు కళ్యాణి,(, సిద్ది పల్లె) తోబాటు కార్యదర్శిలు సూది రెడ్డి ప్రవళిక , ఝాన్సీ,అమీనా భాను, సాయి శ్రీ ఉపాధి హామీ సిబ్బంది మల్యాల కుమార్, రాజయ్య, పోల్ దాసరి రవి తదితరులు పాల్గొన్నారు.